నమస్తే తెలంగాణ

యాదాద్రి

భువనగిరి

వాతావరణం
గరిష్ఠం 29°
కనిష్ఠం 16°

మంగళవారం 2, జనవరి 2018 | ntnews.com | ntyadadri.com | పేజీలు : 16

భువనగిరిలో కేక్ కట్‌చేస్తున్న ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి, ఎమ్మెల్సీ ఎలిమినేటి కృష్ణారెడ్డి



నయా జోష్

- జిల్లా వ్యాప్తంగా సంబురాలు, కేక్ కటింగ్‌లు
- పటాకులు కాల్చి ఆనందోత్సవాల్లో మునిగిన యువత
- నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన నాయకులు, అధికారులు
- హాజరైన ప్రముఖులు, కిక్కిరిసిన దేవాలయాలు
- యాదాద్రికి పోటెత్తిన భక్తులు
- వెల్లివిరిసిన ఆధ్యాత్మిక భావన

2



కలెక్టరేట్‌లో కేక్‌కట్ చేస్తున్న కలెక్టర్ అనితారామచంద్రన్, జేసీ రవినాయక్, డీఆర్‌వో మహేందర్‌రెడ్డి, ఆర్డీవో భూపాల్‌రెడ్డి

గత జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ..కొత్త ఆశలకు ఊపిరి పోస్తూ.. అభ్యుదయం ఆకాంక్షిస్తూ.. ఉప్పొంగిన ఉత్తేజంతో.. కొత్త సంవత్సరాన్ని జిల్లా ప్రజలు స్వాగతించారు. అవధులు లేని ఉత్సాహంతో సంబురాలు చేసుకున్నారు. భవిష్యత్‌కు బంగారు బాటలు వేయాలని కోరుకున్నారు. బంగారు తెలంగాణే లక్ష్యంగా ముందుకు సాగుదామని ప్రతినబూనారు. పాత సంవత్సరపు చేదు, తీపి జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ సరికొత్త ఆశలతో నవ సంవత్సరాన్ని ప్రారంభించారు. ఆదివారం అర్ధరాత్రి కేక్‌లు కట్ చేస్తూ కాలనీల్లో, డీజేల హోరులో... కేరింతలతో ఆడి పాడారు. యువకులు రోడ్లపైకి వచ్చి కేరింతలు కొట్టారు. పటాకులు కాల్చారు. ఇళ్లలో ప్రజలు, ప్రధాన కూడళ్లలో కేక్‌లుకట్ చేసి ఒకరికొకరు అలింగనం చేసుకుంటూ నూతన సంవత్సర శుభాకాంక్షలు చెప్పుకున్నారు. జిల్లాలోని అన్ని ప్రముఖ దేవాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. 2018 నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని యాదాద్రి కిక్కిరిసింది. శ్రీలక్ష్మీనరసింహుడి దర్శనానికి వేలాదిగా భక్తులు తరలిరావడంతో ఆధ్యాత్మికత వెల్లివిరిసింది.

–యాదాద్రి భువనగిరి ప్రతినిధి, నమస్తేతెలంగాణ

పోచంపల్లి టై అండ్ డై

అసోసియేషన్ కృషి అమోఘం

వీవర్స్ సర్వీసింగ్ సెంటర్ రాష్ట్ర అడిషనల్ డైరెక్టర్ హిమజ కుమార్



16

సమావేశంలో మాట్లాడుతున్న హిమజకుమార్

పోచంపల్లి టై అండ్ డై అసోసియేషన్ చేస్తున్న కృషి అమోఘమని వీవర్స్ సర్వీసింగ్ సెంటర్ రాష్ట్ర అడిషనల్ డైరెక్టర్ హిమజకుమార్ అన్నారు. సోమవారం భూదాన్‌పోచంపల్లిలో నిర్వహించిన పోచంపల్లి టై అండ్ డై సిల్క్ చీరల ఉత్పత్తిదారుల సంఘం 40వ వార్షికోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.

–భూదాన్‌పోచంపల్లి



బాలాలయంలో నిర్వహించిన శ్రీకృష్ణుడి అలంకార సేవలో పాల్గొన్న ఆలయ అర్చకులు,ఈవో గీత

శ్రీకృష్ణుడిగా లక్ష్మీనరసింహుడు

- అధ్యయనోత్సవాల్లో అలంకార సేవల వైభవం
- రాత్రి కాళీయమర్దనుడిగా ఊరేగిన శ్రీవారు
- కోలాహలంగా ప్రబంధపారాయణాలు
- స్వామివారి వైభవాన్ని వివరించిన ప్రధానార్చకుడు నల్లందీగల్ లక్ష్మీనరసింహాచార్యులు

16

నయాసాల్ మస్తీ!!

కొత్త సంవత్సరానికి ఘన స్వాగతం
జిల్లా వ్యాప్తంగా సంబురాలు
కిక్కిరిసిన ఆలయాలు...



యాదాద్రి లక్ష్మీనరసింహుడి సన్నిధిలో ఎమ్మెల్సీ ఎలిమినేటి కృష్ణారెడ్డి


కేక్ కట్‌చేస్తున్న భువనగిరి ఎంపీ బూర నర్సయ్యగౌడ్

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి, నమస్తేతెలంగాణ: గత జ్ఞాపకాలను నెమర వేస్తూ.. కొత్త ఆశలకు ఊపిరి పోస్తూ.. అభ్యుదయం ఆకాంక్షిస్తూ.. ఉప్పొంగిన ఉత్తేజంతో.. కొత్త సంవత్సరాన్ని స్వాగతించారు జిల్లావాసులు. అవధులు లేని ఉత్సాహంతో సంబురాలు చేసుకున్నారు. పాత సంవత్సరపు జ్ఞాపకాలను నెమరవేసుకుంటూ ఎన్నో ఆశలను మోసుకువచ్చిన కొత్త సంవత్సరానికి యువతరం ఆనందంగా స్వాగతం పలికారు. చలిని సైతం లెక్కచేయక ఆదివారం అర్ధరాత్రి డీజేల హోరులో ఆడిపాడుతూ.. కేక్‌లు కట్‌చేసి సంబురాలు చేసుకున్నారు. కొత్త సంవత్సరం ప్రవేశించగానే యువకులు పటాకులు కాల్చుతూ ప్రధాన కూడళ్లలో కేక్ కట్‌చేసి ఒకరికొకరు అలింగనం చేసుకుంటూ నూతన సంవత్సర శుభాకాంక్షలు చెప్పుకున్నారు. సోమవారం జిల్లాలోని అన్ని ప్రముఖ దేవాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. నూతన సంవత్సరం తొలిరోజు శ్రీలక్ష్మీనరసింహుడి దర్శనానికి వేలాదిగా భక్తులు తరలిరావడంతో యాదాద్రిలో ఆధ్యాత్మికత వెల్లివిరిసింది. గజ గజ వణికిస్తున్న చలిని సైతం లెక్కచేయకుండా కొండపై నిద్ర చేసిన భక్తులు తెల్లవారుజామున పుష్కరిణిలో పుణ్యస్నానాలు ఆచరించి ప్రభాత దర్శనం కోసం క్యూలైన్లలో నిలబడ్డారు. ఉదయం మూడు గంటలకే శ్రీవారి ఆలయం తెరుచుకోగా ఉదయం 7 గంటలకు రద్దీ ఎక్కువైంది. దర్మ దర్శనానికి నాలుగు నుంచి ఐదు గంటల సమయం పట్టింది. మరోవైపు శ్రీసత్యనారాయణస్వామి వ్రతాలు పెద్ద ఎత్తున నిర్వహించారు. భక్తవత్సలుడిగా... సంకట హరుడిగా కోరిన కోర్కెలు తీరుస్తున్న యాదాద్రి లక్ష్మీనర్సింహుడిని దర్శించిన భక్తులు ఏడాదంతా శుభం కలుగుతుందన్న భరోసాతో తిరుగు ప్రయాణమయ్యారు.

కేక్ కట్ చేసిన ఎంపీ బూర...

భువనగిరి పార్లమెంటు సభ్యులు డాక్టర్ బూర నర్సయ్యగౌడ్‌ను టీఆర్ఎస్ యువజన విభాగం రాష్ట్ర నాయకుడు కల్యాశ్రావణ్‌కుమార్ ఘనంగా సన్మానించారు. అనంతరం నూతన సంవత్సర వేడుకలలో భాగంగా ఎంపీ కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో పిట్ట ప్రతాప్‌రెడ్డి, మట్ట ధనుంజయ్‌గౌడ్, ఎండీ జావిద్, అంతటి వెంకటేశ్‌గౌడ్, నల్లమాసు రాజుగౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ బూర నర్సయ్యగౌడ్ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ పాలనలో మిషన్ భగీరథ జలాలు, నిరంతర విద్యుత్‌లతో ప్రజలు సంతోషంగా ఉన్నారని చెప్పారు.

కోలాహలంగా వేడుకలు...

యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహస్వామిని ఎమ్మెల్సీలు ఎలిమినేటి కృష్ణారెడ్డి, కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే కనకారెడ్డి శ్రీవారిని దర్శించుకుని పూజలు జరిపారు. పోచంపల్లి మండలంలోని సాయిబృందావనం, భువనగిరి ఖిల్లా పర్యాటకులతో కిటకిటలాడింది. కొలనుపాక సోమేశ్వరాలయం భక్తులతో కిటకిటలాడింది. 2017లో ప్రారంభించిన పనులు పూర్తి చేయడంతోపాటు నూతన లక్ష్యాలు నిర్దేశించుకుని ముందుకు సాగేందుకు ప్రజాప్రతినిధులు, అధికార యంత్రాంగం సిద్ధమైంది. మోత్కూరు మండల కేంద్రంలో రాష్ట్ర గిడ్డంగుల చైర్మన్ మందుల సామేల్, టీఆర్ఎస్ రాష్ట్ర రైతు విభాగం అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి నూతన సంవత్సర వేడుకల్లో పాల్గొన్నారు. బీబీనగర్ మండల కేంద్రంలో టీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు గోళి పింగళ్‌రెడ్డి నూతన సంవత్సర వేడుకల్లో పాల్గొన్నారు. ఆత్మకూరు(ఎం) మండల కేంద్రంలో ఎంపీపీ భాగ్యశ్రీ నూతన సంవత్సర వేడుకల్లో పాల్గొన్నారు. రాజాపేట మండలంలోని రఘునాథపురంలో టీఆర్ఎస్ నాయకురాలు ఎం.కళమ్మ కేక్ కట్ చేశారు. రామన్నపేట మండలంలోని మిధానపల్లి గ్రామంలోని మల్లిఖార్జునస్వామి ఆలయంలో టీఆర్ఎస్ నాయకుడు పూస బాలకిషన్, జై గౌడ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొండా మల్లేష్‌గౌడ్ ప్రత్యేక పూజలు చేశారు.


ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు

మద్యంమత్తులో ప్రార్థన మందిరంపై దాడి

ఆలేరు రూరల్: నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని ఆదివారం అర్ధరాత్రి ప్రార్థనలు నిర్వహిస్తున్న సమయంలో మండల కేంద్రంలోని చింతలబస్తీలో ఉన్న ఓ ప్రార్థన మందిరంపై మద్యం మత్తులో యువకులు దాడిచేశారు. ప్రత్యక్ష సాక్షులు తెలిపిన వివరాల ప్రకారం ఆదివారం అర్ధ రాత్రి ఒంటిగంట సమయంలో ప్రార్థనలు నిర్వహిస్తుండగా స్థానిక యువకులు కొంతమంది దాడి చేసి కుర్చీలు, విద్యుత్ బల్బులను ధ్వంసం చేశారు. ప్రార్థనలు చేస్తున్నవారిపై దాడికి పాల్పడ్డారు. దాడిచేసిన వారిని అరెస్టు చేసి చట్టపరంగా శిక్షించాలని సోమవారం ఉదయం స్థానికులు పోలీస్‌స్టేషన్ ఎదుట నిరసనకు దిగగా ఎస్సై ఎం.నర్సింహులు వారితో మాట్లాడి ఆందోళన విరమింప జేశారు.



పోలీస్‌స్టేషన్ ఎదుట ఆందోళన చేస్తున్న స్థానికులు

ప్రమాదవశాత్తు గడ్డివాము దగ్ధం

భువనగిరిరూరల్: ప్రమాదవశాత్తు గడ్డివాము దగ్ధమైన సంఘటన మండలంలోని అనాజీపురం గ్రామంలో సోమవారం తెల్లవారుజామున చోటు చేసుకుంది. బాదితుడు, గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన జనగాం స్వామి పశువుల మేత నిమిత్తం రెండు ట్రాక్టర్ల గడ్డిని కొనుగోలుచేసి ఇంటి సమీపంలో నిల్వచేశాడు. ప్రమాదవశాత్తు మంటలు అంటుకోవడంతో గడ్డివాములు తగలబడగా బాధితుడు, గ్రామస్తుల సహకారంతో మంటలు ఆర్పే ప్రయత్నం చేసినా లాభం లేకపోయింది. ప్రమాదంలో రూ. 20 వేలు నష్టం సంభవించినట్లు బాధితుడు తెలిపాడు.


దగ్ధమవుతున్న గడ్డివాము

డ్రంక్‌అండ్ డ్రైవ్‌లో 34 వాహనాలు సీజ్

చౌటుప్పల్ రూరల్: డ్రంక్ అండ్ డ్రైవ్‌లో 34 మంది వాహనాదారులు పట్టుబడినట్లు ట్రాఫిక్ ఎస్సై మధుసూదన్ తెలిపారు. మండలవ్యాప్తంగా ఆదివారం రాత్రి 10 నుంచి అర్ధరాత్రి 2 గంటల వరకు పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించారు. మద్య సేవించి వాహనాలు నడుపుతున్న పలువురిపై కేసులు నమోదు చేశారు. పోలీసుల తనిఖీల్లో 8 ద్విచక్ర వాహనాలు, 4లారీలు, 6డీసీఎంలు, 16కార్లు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై తెలియజేశారు.

దాడికి పాల్పడిన వ్యక్తిపై కేసు నమోదు

చౌటుప్పల్ రూరల్: ట్రాక్టర్ యజమానిపై దాడికి పాల్పడిన వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై నవీన్‌బాబు సోమవారం తెలిపారు. మండల పరిధిలోని జైకేసారం పంచాయతీ పరిధిలోని అస్సోనిగూడెం గ్రామానికి చెందిన ట్రాక్టర్ యజమాని నీళ్ల లింగస్వామి ఒక రైతు పొలంను దున్నుతుండగా ప్రక్క పొలానికి చెందిన ఆకిటి నర్సింహ వాగ్వాదానికి దిగాడు. గొడవ పెరగడంతో లింగస్వామిపై దాడికి పాల్పడ్డాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

చికిత్స పొందుతూ యువకుడు మృతి

రాజాపేట: పురుగుల మందు తాగి ఆత్మహత్యయత్నానికి పాల్పడిన యువకుడు గాంధీ దవాఖానలో చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని రఘునాథపూరంకు చెందిన బత్తిని పరమేశ్వర్, లక్ష్మి దంపతుల కుమారుడు బత్తిని ధనుష్‌కుమార్ (14) ఆలేరు ఎవరెస్టు పాఠశాలలో 9వ తరగతి చదువుతున్నాడు. కొంతకాలంగా అతడు మానసికంగా ఇబ్బంది పడుతున్నాడు. ఈ క్రమంలో డిసెంబర్ 28న తమ వ్యవసాయ బావి వద్ద పురుగుల మందు తాగాడు. అపస్మారక స్థితికి చేరుకున్న అతడిని తండ్రి గమనించి దవాఖానకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందాడు. మృతుడి తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై బీసన్న తెలిపారు.


ధనుష్‌కుమార్(ఫైల్)

గీత కార్మికుడికి గాయాలు

భువనగిరి రూరల్: ప్రమాదవశాత్తు తాటిచెట్టుపై నుంచి పడి గీత కార్మికుడికి తీవ్రగాయాలైన సంఘటన మండలంలోని రాయగిరిలో సోమవారం సాయంత్రం చోటు చేసుకుంది. కుటుంబ సభ్యులు, గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన జువ్వగాని నర్సింహాగౌడ్ కల్లుగీత వృత్తిపై ఆధారపడి జీవిస్తున్నాడు. రోజు మాదిరిగానే సోమవారం కల్లు దించేందుకు తాటిచెట్టు ఎక్కుతుండగా జారి కింద పడ్డాడు. దీంతో తల, కాళ్లు, నడుముకు తీవ్రగాయాలయ్యాయి. కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం భువనగిరి ప్రభుత్వ దవాఖానకు తరలించారు. చికిత్స అనంతరం ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని వైద్యులు తెలిపారు.


చికిత్స పొందుతున్న నర్సింహాగౌడ్

వర్ధంతి సభ పోస్టర్ ఆవిష్కరణ

ఆలేరు రూరల్: కట్టా నర్సింహారెడ్డి సభ పోస్టర్‌ను సోమవారం మండల కేంద్రంలో సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 5న టంగుటూరులో నిర్వహిస్తున్న సభను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు సిద్దేశ్వర్, ఉపేశ్, బాలరాజు, సురేశ్, కొమురయ్య, శేఖర్, మహేశ్, శ్రీధర్‌రెడ్డి, నర్సిరెడ్డి, మధు తదితరులు పాల్గొన్నారు.


పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

యాదాద్రిలో భక్తజన సందోహం

ధర్మ దర్శనానికి 6 గంటలు, ప్రత్యేక దర్శనానికి 3 గంటలు

దర్శించుకున్న 30వేల మంది

యాదగిరిగుట్ట టౌన్ : నూతన ఆంగ్ల సంవత్సరం పురస్కరించుకుని యాదాద్రి సోమవారం భక్తులతో కిక్కిరిసి పోయింది. పుష్కరిణి, కల్యాణ కట్ట, ప్రసాదాల విక్రయశాల, ఆలయ తిరు వీధులు భక్తులతో సందడిగా మారాయి. ఉదయం విష్ణు పుష్కరిణిలో స్నానమాచరించిన భక్తులు క్షేత్రపాలకుడైన శ్రీ ఆంజనేయ స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శ్రీవారి దర్శనం కోసం క్యూలైన్లలో భక్తులు భారులు తీరారు. దర్మ దర్శనానికి 5 గంటలు, ప్రత్యేక దర్శనానికి 2 గంటల సమయం పట్టింది. శ్రీవారిని సోమవారం సుమారు 30 వేల మంది దర్శించుకున్నారు. శ్రీ సత్యనారాయణస్వామి సామూహిక వ్రతాలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. కొండపైన అనుబంధ ఆలయమైన పర్వత వర్దనీ సమేత శ్రీ రామలింగేశ్వరస్వామి ఉపాలయంలో శివుడికి అభిషేకం, అర్చనలతోపాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రత్యేక పూజల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. భక్తులకు అర్చకులు స్వామివారి తీర్థ ప్రసాదాలు అందించి ఆశీర్వచనం చేశారు. పాత లక్ష్మీనరసింహస్వామివారి సన్నిధిలో భక్తుల సందడి నెలకొంది. రద్దీ కారణంగా కొండపైకి వాహనాలను అనుమతి నిరాకరించిన పోలీసులు భక్తుల సౌకర్యార్థం కొండ కింద తులసీ వనంలో పార్కింగ్ సౌకర్యం ఏర్పాటు చేశారు. భక్తుల సందడి ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో పట్టణ పోలీసుల బృందం ప్రత్యేక చర్యలు చేపట్టారు.



ఎమ్మెల్సీ రాజగోపాల్‌రెడ్డికి ఆశీర్వచనం చేస్తున్న అర్చకులు



ప్రత్యేక పూజల్లో వైటీడీఏ వైస్‌చైర్మన్ కిషన్‌రావు

శ్రీవారిని దర్శించుకున్న ప్రముఖులు

యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహస్వామి వారిని సోమవారం మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే కనకారెడ్డి, ఎమ్మెల్సీ రాజ్‌గోపాల్‌రెడ్డి, టీఎస్ఎస్‌పీడీసీఎల్ డైరెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, వైటీడీఏ వైస్ చైర్మన్ కిషన్‌రావులు వేర్వేరుగా దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. వారికి ఆలయ మర్యాదలతో అర్చకులు, అధికారులు స్వాగతం పలికి శ్రీవారి దర్శనం కల్పించారు. అనంతరం తీర్థప్రసాదాలు అందించి స్వామి వారి ఆశీస్సులు అందజేశారు.



శ్రీవారిసేవలో ఎమ్మెల్యే కనకారెడ్డి



టీఎస్ఎస్‌పీడీసీఎల్ డైరెక్టర్ శ్రీనివాస్‌రెడ్డికి ఆశీర్వదిస్తున్న అర్చకులు

సివిల్ దవాఖాన ఏర్పాటుకు కృషి

మోత్కూరు: మండల ప్రజల ఆకాంక్ష మేరకు, ప్రజాప్రతినిధుల కోరిన విధంగా మోత్కూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సివిల్ దవాఖానగా అప్‌గ్రేడ్ చేయడానికి కృషి చేస్తామని రాష్ట్ర వైద్యఆరోగ్య శాఖ మంత్రి డాక్టర్ లక్ష్మారెడ్డి తెలిపారు. నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకొని హైదరాబాదులోని మంత్రి నివాసంలో సామాజిక సేవా ఉద్యమనేత, రాష్ట్ర రెడ్‌క్రాస్ సంస్థ మేనేజింగ్ కమిటీ సభ్యుడు చింతల సత్యనారాయణరెడ్డి కలిసి పూలబొకేను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. మోత్కూరు పీహెచ్‌సీని సివిల్ దవాఖానగా అప్‌గ్రేడ్ చేయాలని వినతిపత్రం అంద జేశారు. మోత్కూరు పీహెచ్‌సీ అడ్డగూడూరు, ఆత్మకూరు(ఎం) మండలాల ప్రజలకు అనుగుణంగా ఉందన్నారు. ఈ మండలాలకు 50 కి.మీ. దూరంలో సివిల్ దవాఖానలుండటంతో ప్రజలు అవస్థలు పడుతున్నారని వివరించారు. ఇప్పటికే దవాఖానని అప్‌గ్రేడ్ చేయడానికి స్థానిక ప్రజాప్రతినిధుల నుంచి పలు విజ్ఞప్తులు వచ్చాయన్నారు. వచ్చే బడ్జెట్‌లో సివిల్ దవాఖాన ఏర్పాటు కోసం నిధులు కేటాయించనున్నట్లు తెలిపారు. అనంతరం రాష్ట్ర గవర్నర్ సీఎల్ నరసింహన్‌ను కలిసి పూలబొకేను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా రెడ్‌క్రాస్ డైరెక్టర్ ఆర్.వీరారెడ్డి పాల్గొన్నారు.



రాష్ట్ర వైద్యఆరోగ్యశాఖ మంత్రి డాక్టర్ లక్ష్మారెడ్డికి పూలబొకేను అందజేసి శుభాకాంక్షులు తెలుపుతున్న చింతల సత్యనారాయణరెడ్డి

24 గంటలు కరెంట్ ఇవ్వడంపై హర్షం

చౌటుప్పల్ రూరల్ : వ్యవసాయానికి 24గంటలు నాణ్యమైన ఉచిత విద్యుత్ ప్రభుత్వం ఇవ్వడం పట్ల గొల్లకురుమ జేఏసీ జిల్లా కన్వీనర్ గుండెబోయిన అయోధ్య యాదవ్ సోమవారం ఓ ప్రకటనలో హర్షం వ్యక్తంచేశారు. రైతులకు కరెంటు కష్టాలు తీరినట్లేనని ఆయన స్పష్టం చేశారు. గతంలో కరెంటు సక్రమంగా అందక పంటలు ఎండిపోయి రైతులు తీవ్రంగా నష్టపోయారని ఆయన పేర్కొన్నారు.

పార్టీని అప్రతిష్ఠపాలు చేయొద్దు

భువనగిరి టౌన్ : అంతర్గత విషయాలు బహిరంగంగా మాట్లాడి పార్టీని అప్రతిష్ఠపాలు చేయొద్దని కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి హితవు పలికారు. పట్టణంలోని రహదారి బంగ్లాలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. తాను క్రమశిక్షణ గల కాంగ్రెస్ నాయకుడినని చెప్పిన ఆయన భువనగిరి నియోజకవర్గంలో పార్టీ తరపున ఎవర్ని నిలబెట్టిన వారి వెంట ఉండి పనిచేసేందుకు సిద్ధమన్నారు. గాంధీభవన్ దేవాలయం అని, అక్కడి నుంచే కాంగ్రెస్ పార్టీ రాజకీయాలు నడుస్తాయని చెప్పారు. తప్పుడు మాటలు మాట్లాడుతూ కార్యకర్తల్లో అయోమయం సృష్టించవద్దని చెప్పారు. రాష్ట్ర ఇన్‌చార్జి దిగ్విజయ్‌సింగ్ ఆదేశం మేరకు భువనగిరి నియోజకవర్గ ఇన్‌చార్జిగా తాను నియమితుడిని అయ్యానని చెప్పారు. పీసీసీ, ఆధిష్ఠానాన్ని గౌరవించాలన్నారు. రాష్ట్ర నాయకుడిగా కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డితో కలిసి పనిచేస్తానన్నారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని కేక్ కట్ చేశారు. ఈ సమావేశంలో ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఎడమ బాలకృష్ణ, పట్టణ అధ్యక్షుడు బీసుకుంట్ల సత్యనారాయణ, జిల్లా నాయకుడు దోనకొండ రాములు, డీసీసీ కార్యదర్శి బెండ శ్రీకాంత్, పార్టీ మండలాధ్యక్షుడు కోట పెద్దస్వామి పాల్గొన్నారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి

భూ ఆక్రమణదారులకు వచ్చే ఎన్నికల్లో టిక్కెట్లు ఇవ్వం



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి

భువనగిరి టౌన్ : భూ ఆక్రమణదారులకు, కబ్జాదారులకు వచ్చే ఎన్నికల్లో టిక్కెట్లివ్వబోమని ఎమ్మెల్సీ కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని రహదారి బంగ్లాలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రాబోయే ఎన్నికల్లో అధిష్ఠానం ఆదేశిస్తే ఎక్కడి నుంచైనా పోటీ చేస్తానని చెప్పారు. ప్రభుత్వం చేసిన మంచిని ప్రశంసిస్తామని, చెడును ఎండగడతమని చెప్పారు. తెలంగాణ తిరుపతి యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ అభివృద్ధి, ఉదయ సముద్రం పూర్తి చేసిన ముఖ్యమంత్రి కేసీఆర్‌కు అభినందనలు తెలిపారు. ఉత్తమ్‌కుమార్‌తో విబేదాలు లేవని చెప్పారు. కాంగ్రెస్ పార్టీలో ఇన్‌ఛార్జిల సంస్కృతి లేదని, ఎమ్మెల్యేలుగా పోటీ చేసి ఓడిపోయిన వారే ఆయా నియోజకవర్గాల్లో ఇన్‌ఛార్జిలుగా వ్యవహరిస్తారని చెప్పారు. ఇన్‌ఛార్జిలుగా వ్యవహరిస్తున్న వారిని కార్యకర్తలు గుర్తించవద్దని చెప్పారు. ఈ విలేకరుల సమావేశంలో నాయకులు పాల్గొన్నారు.

Mean deviation of 6,7,10,12,13,4,12,16 ?

For Feedback...
vijetha.nt@gmail.com

విజేత

SENIOR INTER

MEASURES OF DISPERSION

Range, mean deviation, variance and standard deviation are some measures of dispersion for ungrouped and grouped data.

Mean of ungrouped data $(\bar{x}) = \frac{\text{sum of the observations}}{\text{number of observations}}$

Mean of grouped (Discrete) data $(\bar{x}) = \frac{\Sigma f_i x_i}{N}$ where $N = \Sigma f_i$

Mean of grouped (Continuous) data $(\bar{x}) = \frac{\Sigma f_i x_i}{N}$ **where**

$N = \Sigma f_i x_i$ = Midpoints class intervals

Median of the ungrouped data(M) $= (\frac{n+1}{2})$th item, for n is odd

Average of $\frac{n}{2}, \frac{n+1}{2}$th items for n is even

Median for grouped data (M) $= l + (\frac{n}{2} - m)\frac{c}{f}$ Median class = class of $\frac{n}{2}$th item, l = lower limit of the median class, C = width of the class interval, f = frequency of the median class, m = cumulative frequency of the class just preceding the median class.

Mean from the deviation method (Short cut method) $\bar{x} = A + C(\frac{\Sigma f_i d_i}{N})$ where A = Assumed mean, C = width of the class, $d_i = \frac{x_i - A}{C}$

Mean Deviation (M.D) of ungrouped data about mean $= \frac{\Sigma|x_i - \bar{x}|}{n}$

Mean Deviation (M.D) of ungrouped data about median $= \frac{\Sigma|x_i - M|}{n}$

Mean Deviation (M.D) of ungrouped data about mean $= \frac{\Sigma f_i|x_i - \bar{x}|}{n}$

Mean Deviation (M.D) of grouped data(discrete data) about median $= \frac{\Sigma f_i|x_i - M|}{n}$ where M= the xi whose c.f. is equal or just greater than $\frac{N}{2} = N = \Sigma f_i$

Mean Deviation (M.D) grouped data (continuous data) about mean $= \frac{\Sigma f_i|x_i - \bar{x}|}{N}$ where $\bar{x}$ is calculated mean using step deviation.

Mean Deviation (M.D) of grouped data (discrete data) about median $= \frac{\Sigma f_i|x_i - M|}{n}$ where $M = l + \frac{c}{f}(\frac{N}{2} - m)$

variation of grouped (discrete)data $= \sigma^2 = \frac{\Sigma(x_i - \bar{x})^2}{n}$

Standard deviation $\sigma = \sqrt{\frac{\Sigma(x_i - \bar{x})^2}{n}}$

coefficient of variance = C.V = $\frac{\sigma}{\bar{x}} \times 100$

or C.V = $\frac{\text{Standard Deviation}}{\text{Mean}}$

SHORT ANSWER QUESTIONS

1.Find the mean deviation for the data 6, 7, 10, 12, 13, 4, 12, 16.

Sol: Given the observations 6, 7, 10, 12, 13, 4, 12, 16 are 8 in number i.e., n = 8

Mean $(\bar{x}) = \frac{6+7+10+12+13+4+12+16}{8} = \frac{80}{8}$ = 10, the deviations from the mean $(x_i - \bar{x})$ are 6-10 = -4, 7-10, = -3, 10-10 =0, 12-10 =2, 13-10 =3, 4 -12 = -8, 12-10 =2, 16-10 =6.

The absolute values of the deviations are 4, 3, 0, 2, 3, 6, 2, 6 The mean deviation about the mean(M.D.) $= \frac{\Sigma|x_i - \bar{x}|}{n}$

$= \frac{4+3+0+2+3+6+2+6}{8} = \frac{26}{8} = 3.25$

2. Find the mean deviation about median for the data 13, 17, 16, 11, 13, 10, 16, 11, 18, 12, 17.

Ans: The ascending order of the observations is 10, 11, 11, 12, 13, 13, 16, 16, 17, 17, 18, the number of observations 11 (odd). Median of the given data is M = $(\frac{11+1}{2})^{th}$observation i.e., 6th term = 13.

The deviations of observations from the median are 13 – 13 =0, 17 -13 = 4, 16-13 =3, 11-13 = -2, 13-13 =0, 10-13 = -3, 16-13 = 3, 11-13 = -2, 18 -13 = 5, 12- 13 = -1, 17-13 =4, the absolute values of the deviations are 0, 4, 3, 2, 0, 3, 3, 2, 5, 1, 4.

The men deviation from the median is M. D $= \frac{\Sigma|x_i - M|}{n}$

$= \frac{0+4+3+2+0+3+3+2+5+1+4}{11} = \frac{27}{11} = 2.45$

3. Find the variance and standard deviation for the data 5, 12, 3, 18, 6, 8, 2, 10.

Sol: Mean of the given data $\bar{x} = \frac{\Sigma x_i}{N} = \frac{5+12+3+18+6+8+2+10}{8} = \frac{64}{8} = 8$

the deviation of observations from the mean are 5-8 = -3, 12-8 = 4, 3-8 = -5, 18- 8 = 10, 6-8 = -2, 2-8 = -4, 10-8 =2 the absolute values of the deviations are 3, 4, 5, 10, 2, 0, 6, 2

variance $\sigma^2 = \frac{\Sigma(x_i - \bar{x})^2}{n} = \frac{3^2+4^2+5^2+10^2+2^2+0^2+6^2+2^2}{8} = \frac{9+16+25+100+4+0+36+4}{8} = \frac{194}{8} = 24.25$

standard deviation $\sigma = \sqrt{24.25} = 4.95$

4. The coefficients of variation of two distributions are 60 and 70 and their standard deviations are 21 and 16 respectively. Find their arithmetic mean.

Sol: Given coefficient of variance of first distribution is C.V = 60

we know that C.V = $\frac{\sigma}{\bar{x}} \times 100$

$=> \bar{x} = \frac{\sigma}{CV} \times 100 = \frac{21}{60} \times 100 = 35$

coefficient of variance of second distribution is C.V = 70

we know that C.V = $\frac{\sigma}{\bar{x}} \times 100$

$=> \bar{x} = \frac{\sigma}{CV} \times 100 = \frac{16}{70} \times 100 = 22.85$

LONG ANSWER QUESTIONS

5. Find the mean deviation about the mean for the given data using step deviation method.

Marks obtained	0-10	10-20	20 - 30	30 - 40	40-50
Num— stu-	5	8	15	16	6

Sol:

Class	fi	xi	di = $\frac{x_i - A}{10}$	fidi	$\lvert x_i - \bar{x}\rvert$	fi $\lvert x_i - \bar{x}\rvert$
0-10	5	5	-2	-10	22	110
10-20	8	15	-1	-8	12	96
20-30	15	25 A	0	0	2	30
30-40	16	35	1	16	8	128
40-50	6	45	2	12	18	108
	50			10		472

N = 50, mean $\bar{x} = A + C\left[\frac{\Sigma f_i d_i}{N}\right] = 25 + 10\left[\frac{10}{50}\right]$ = 25 +2 = 27, mean deviation about the mean

M.D. $= \frac{1}{N}\sum_{i=1}^{5} fi\,|x_i - \bar{x}|$

$= \frac{1}{50}(472) = 9.44$

INTER SPECIAL MATHS - II A

6. Calculate the variance and standard deviation of the following continuous frequency distribution.

Marks	30-40	40-50	50-60	60-70	70-80	80-90	90-100
Num-of stu-	3	7	12	15	8	3	2

Sol:

Class	fi	xi	di = $\frac{x_i - 65}{10}$	d_i^2	fidi	fid_i^2
30-40	3	35	-3	9	-9	27
40-50	7	45	-2	4	-14	28
50-60	12	55	-1	1	-12	12
60-70	15	65	0	0	0	0
70-80	8	75	1	1	8	8
80-90	3	85	2	4	6	12
90-100	2	95	3	9	6	18
	50				-15	105

$N = 50, \Sigma f_i d_i = -15, \Sigma f_i d_i^2 = 105$

variance $= \sigma^2 = c^2\left[\frac{\Sigma fidi^2}{N} - \left(\frac{\Sigma fidi}{N}\right)^2\right] =$

$= 10^2\left[\frac{105}{50} - \left(\frac{-15}{50}\right)^2\right]$

$= 100\left[\frac{105}{50} - \frac{225}{2500}\right]$

$= 100\left[\frac{105}{50} - \frac{225}{2500}\right]$

$= 100\left[\frac{105(50)}{50(50)} - \frac{225}{2500}\right]$

$= 100\left[\frac{5250-225}{2500}\right] = \frac{5025}{50} = 201$

standard deviation $\sigma = \sqrt{201} = 14.18$

7. Find the variance and standard deviation of the following distribution

xi	4	8	11	17	20	24	32
fi	3	5	9	5	4	3	1

Sol: $N = \Sigma f_i = 3+5+9+5+4+3+1 = 30$ and $\Sigma f_i x_i$ = 4(3)+8(5)+11(9)+17(5)+20(4)+24(3)+32(1) = 420, $\bar{x} = \frac{\Sigma f_i x_i}{N} = \frac{420}{30} = 14$

B. LAXMINARAYANA
M.Sc., B.Ed.,
Senior Maths Faculty
9849386253



xi	fi	fixi	$x_i - \bar{x}$	$(x_i - \bar{x})^2$	$fi\,x\,(x_i - \bar{x})^2$
4	3	12	-10	100	300
8	5	40	-6	36	180
11	9	99	-3	9	81
17	5	85	3	9	45
20	4	80	6	36	144
24	3	72	10	100	300
32	1	32	15	225	324

Variance $\sigma^2 = \frac{\Sigma fi(x_i - \bar{x})^2}{n} = \frac{1374}{30} = 45.8$

Standard deviation $\sigma = \sqrt{45.8} = 6.77$

PRACTICE QUESTIONS

1.Find the mean deviation about the mean for the 38, 70, 48, 40, 42, 55, 63, 46, 64, 45.

2. Find the mean deviation about the mean for the 3, 6, 10, 4, 9, 10.

3. Find the mean deviation about median for the data 4, 6, 9, 3, 10, 13, 2.

4. Find the mean deviation about median for the data 6, 7, 10, 12, 13, 4, 12, 16.

5. Find the variance and standard deviation for the data 6, 7, 10, 12, 13, 4, 8, 12.

6. Find the mean deviation about the mean for the following continuous distribution.

Marks	0-10	10-20	20-30	30-40	40-50	50-60	60-70
Num-suts.	6	5	8	15	7	6	3

7. Find the mean deviation about the mean for the following continuous distribution.

Sales	40-50	50-60	60-70	70-80	80-90	90-100
Num-compa ines	5	15	25	30	20	5

8. The mean of 5 observations is 4.4, their variance is 8.24. If three observations are 1, 2 and 6, then find the other two observations.

9. The arithmetic mean and standard deviation of a set of 9 items are 43 and 5 respectively. If an item of value 63 is added to that set, find the new mean and standard deviation of 10 items.



12. రిఫ్రిజిరేటర్లలో నిలువ ఉంచిన పండ్లు, కూరగాయలు, గుడ్లు ఎక్కువ కాలం పాడవకుండా ఉంటాయి. ఎందుకు? (ఏఎస్–2)
13. నిర్మాణక్రియ, విచ్ఛిన్నక్రియకు సరైన ఉదాహరణలివ్వండి? (ఏఎస్–1)
14. పీల్చేగాలిలో ఆమ్లజని, నత్రజని ఎంత శాతం ఉంటాయి? వదిలే గాలిలో ఆ వాయువులు తక్కువగా ఉండటానికి కారణం? (ఏఎస్–1)
15. కేంద్రకపూర్వ జీవుల్లో మైటోకాండ్రియా లేనప్పటికీ శక్తి ఉత్పత్తి అవుతుంది? ఎలా? (ఏఎస్–2)

శ్వాసాంగం	శ్వాసక్రియ విధానం	జరుపుకునే జీవి
చర్మం	చర్మీయ శ్వాసక్రియ	అమీబా, కప్ప, వానపాము, జలగ
మొప్పలు	జల శ్వాసక్రియ	కప్ప, చేప, టాడ్‌పోల్, రొయ్య, పీత
ఊపిరితిత్తులు	పుపుస శ్వాసక్రియ	కప్ప, పక్షులు, సరీసృపాలు, క్షీరదాలు
వాయునాళం	వాయునాళ శ్వాసక్రియ	కీటకాలు

పై పట్టికలో ఉన్న సమాచారం ఆధారంగా కింది ప్రశ్నలకు సమాధానాలు రాయండి. (ఏఎస్- 4)

ఎ) పుపుస శ్వాసక్రియ విధానంలో సహాయపడే శ్వాసాంగం ఏది?
బి) ఒకటి కన్నా ఎక్కువ శ్వాసాంగాలు కలిగిన జీవి ఏది?
సి) బొద్దింకలో శ్వాసక్రియకు సహకరించు నిర్మాణం ఏది?
డి) జలచర జీవులలో ఏ భాగాలు శ్వాసక్రియకు తోడ్పడతాయి?

ఏ జీవిలో ఆస్యకుహరం అదనపు శ్వాసావయవం?

పోషణ - ఆహార సరఫరా వ్యవస్థ

4 మార్కుల ప్రశ్నలు

1. ఆకులలో పిండి పదార్థం ఏర్పడుతుందని రుజువుచేసే ప్రయోగంలో వాడే రసాయనాలను తెలిపి, ప్రయోగ ఫలితాలను వివరించండి? (ఏఎస్–3)
2. కిరణజన్య సంయోగక్రియలో కాంతి, నిష్కాంతి చర్యలు జరిగే క్రమాన్ని నీకు తెలిసిన విధానంలో రాయండి? (ఏఎస్–1)
3. మానవుని జీర్ణవ్యవస్థ ఫ్లో చార్టు సహకారంతో మార్గాన్ని తెలుపుతూ ఆహారం పొందే మార్పులను ఊహించి వివరించండి? (ఏఎస్–3)
4. పట్టికలో ఇచ్చిన సమాచారం ఆధారంగా కింది ప్రశ్నలకు సమాధానాలివ్వండి? (ఏఎస్–4)


విటమిన్	లోపంతో వచ్చే వ్యాధి	లభించే పదార్థాలు
విటమిన్–సి	స్కర్వీ	పుల్లని పండ్లు, ఉసిరి, జామ, ఆకుకూరలు
విటమిన్ – $బి_{12}$	హానికర రక్తహీనం	జీర్ణవ్యవస్థలో ఉండే బ్యాక్టీరియా
విటమిన్ – డి	రికెట్స్	కాలేయం, గుడ్లు, సూర్యకాంతి
విటమిన్ – $బి_2$	గ్లాసైటిస్	పాలు, గుడ్లు, మూత్రపిండం, ఆకుకూరలు

ఎ) పుల్లని పండ్లలో అధికంగా లభించే విటమిన్ ఏది?
బి) సూర్యకాంతి ఏ విటమిన్‌కు ప్రధాన ఆధారం?
సి) సయనోకొబాలమిన్‌ను ఏవి తయారు చేస్తాయి?
డి) నాలుక పెచ్చడం, నోటి మూలలు పగలడం ఏ వ్యాధి లక్షణాలు?

5. పోషకాహారలోప వ్యాధులు చిన్నపిల్లల్లో అధికంగా ఎందుకు కలుగుతాయో వివరించి క్వాషియార్కర్, మెరాస్మస్ వ్యాధుల లక్షణాలు, నివారణ చర్యలు తెలపండి? (ఏఎస్–1)
6. పిండి పదార్థంపై లాలాజల ప్రభావాన్ని తెలిపే ప్రయోగాన్ని పెరిస్టాలిక్ చలనాన్ని వివరిస్తూ పేర్కొనండి? (ఏఎస్–3)

2 మార్కుల ప్రశ్నలు


1. స్థూలకాయత్వంతో బాధపడుతున్నాడు. ఊబకాయం ఎందుకు సంభవిస్తుంది? నివారణ చర్యలు తెలుపండి? (ఏఎస్–1)
2. నోటిలో ఆహారం సరళీకృతం కావడానికి ఉన్న అనుకూలనాలు ఏవి? (ఏఎస్–2)
3. కిరణజన్య సంయోగక్రియకు అవసరాన్ని, బాహ్య అంతర కారకాలను సమీకరణం సహకారంతో వివరించండి? (ఏఎస్–1)
4. క్లోమగ్రంథిని మిశ్రమ గ్రంథి అని నీవు ఏ విధంగా సమర్థిస్తావు?
5. **కింది పటంలోని ఎ, బి, సి లను గుర్తించండి?**



6. మొక్కల ప్రాముఖ్యత ఈ ఆవరణ వ్యవస్థలో అత్యధికంగా ఉంది. దీనిని సమర్థించడానికి మొక్కల పెంపకానికి సంబంధించి కొన్ని నినాదాలు రాయండి? (ఏఎస్–6)
7. నీకు సంబంధించిన, నీవు గమనించిన జీర్ణవ్యవస్థ, కాలేయ సంబంధ వ్యాధుల గురించి గ్యాస్ట్రో ఎంటరాలజి వైద్యున్ని ఎలాంటి ప్రశ్నలు అడుగుతావు?(ఏఎస్–2)
8. కస్క్యూటా మొక్కలో నీవు గుర్తించిన ప్రత్యేక లక్షణాలు, పరాన్న జీవపోషణకు ఏ విధంగా అనుకూలిస్తాయో రాయండి?(ఏఎస్–4)


1 మార్కు ప్రశ్నలు

1. కైమ్ అంటే ఏమిటి? మానవ జీర్ణవ్యవస్థలో ఇది ఎక్కడ ఏర్పడుతుంది? (ఏఎస్–1)
2. స్వయం పోషకాలు అంటే ఏమిటి? ఉదాహరణలివ్వండి. (ఏఎస్–1)
3. పరపోషకాలు అంటే ఏమిటి? ఏ మొక్కలు ఈ లక్షణాన్ని ప్రదర్శిస్తాయి? (ఏఎస్–1)
4. ఫొటోపాస్ఫారిలేషన్ ఏ క్రియలో జరుగుతుంది? (ఏఎస్–1)
5. కింది పటం చిన్నపేగులోని ఒక భాగం. దీని పేరేమిటి? (ఎఎస్–5)



పదో తరగతి ప్రత్యేకం జీవశాస్త్రం

6. కిరణజన్య సంయోగక్రియలో ఆమ్లజని వెలువడటాన్ని నిరూపించే ప్రయోగంలో హైడ్రిల్లా మొక్కలను ఉపయోగించడానికి కారణాలు ఏవి? (ఏఎస్–3)
7. జీర్ణ గ్రంథుల్లో అతిపెద్ద గ్రంథి ఏది? దాన్నుంచి ఏ ఎంజైమ్‌లు విడుదలవుతాయో రాయండి? (ఏఎస్–1)
8. కింది పటంలోని భాగాలను గుర్తించండి?



9. రోగికి తక్షణశక్తిని ఇవ్వడం గురించి వైద్యున్ని ఎలాంటి ప్రశ్నలు అడుగుతావు? (ఏఎస్–2)

శ్వాసక్రియ - శక్తి ఉత్పాదన సంస్థ

4 మార్కుల ప్రశ్నలు

1. వాయు ప్రసార మార్గం దాని ప్రాముఖ్యత	
నాసికాకుహరం	వాయువును వడపోస్తుంది, దుమ్ము, ధూళి వేరవుతాయి.
స్వరపేటిక	స్వర తంత్రులుంటాయి, మాట్లాడటం, పాటలు పాడటం చేస్తాయి.
వాయునాళం	ఊపిరితిత్తుల వరకు గాలిని తీసుకెళ్లే మార్గం
వాయుకోశ గోణులు	వాయు మార్పిడి జరుగుతుంది, చాలా చిన్న ప్రమాణాలు.


పై పట్టికలోని సమాచారం ఆధారంగా కింది ప్రశ్నలకు సమాధానాలు రాయండి. (ఏఎస్- 4)

ఎ) పీల్చేగాలిలో దుమ్ము, ధూళి ఎక్కడ వడపోయబడతాయి?
బి) చక్కగా పాటలు పాడటానికి, మాట్లాడటానికి సహకరించే నిర్మాణం ఏది?
సి) వాయునాళానికి మరో పేరు?
డి) ఊపిరితిత్తులకు ప్రమాణాలు అని వేనినంటారు?


2. మానవునిలో శ్వాసక్రియ జరుగడానికి ఉపజిహ్వాక, పక్కటెముకలు, డయాఫ్రమ్ ఏవిధంగా సహకరిస్తాయో ఊహించి రాయండి? (ఏఎస్–2)
3. కిరణజన్య సంయోగక్రియ, శ్వాసక్రియకు మధ్య భేదాలు రాయండి? (ఏఎస్–1)
4. శ్వాసక్రియ ప్రాముఖ్యతను వివరిస్తూ మొక్కల్లో ఉన్న శ్వాసక్రియ యంత్రాంగాన్ని వివరించండి? (ఏఎస్–1)
5. వాయుగోణుల్లో శ్వాస వాయువుల మార్పిడికి వ్యాపన పద్ధతి ఎలా సహకరిస్తుం దో పట సహాయంతో వివరించండి? వాయుగోణు లు సక్రమంగా పనిచేయడానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఏవి? (ఏఎస్–5)
6. కణశ్వాసక్రియ అంటే ఏమిటి? అది జరగడంలో కణంలోని ఏ భాగం ప్రముఖపాత్ర వహిస్తుంది? దానికి సంబంధించి నీకు తెలిసిన అంశాలు తెలపండి?
7. మానవుని వాయుప్రసార మార్గంలోని భాగాలు, వాటి విధులను వివరించండి? (ఏఎస్–1)

2 మార్కుల ప్రశ్నలు

1. కింది పటంలో బాణాలు సూచిస్తున్న భాగాలు గుర్తించండి? (ఏఎస్–5)




2. వాయుగోణులలో వాయువుల మార్పిడి విషయమై నీవు తెలుసుకున్న విషయాలు ఏవి? (ఏఎస్–2)
3. వాయుగత వేర్ల ఆవశ్యకతను తెలుపుతూ ఈ రకమైన వేళ్లు ఏ మొక్కలో గమనించారో తెల్పండి? (ఏఎస్–1)
4. మైటోకాండ్రియాను కణశక్త్యాగారం అని ఎందుకంటారు? మైటోకాండ్రియా నిర్మాణంలో ముడుతలుపడిన భాగం పేరు, దాని విధి తెల్పండి? (ఏఎస్1)
5. గుట్కా వాడకం, పొగాకు ఉత్పత్తుల వినియోగం ఆరోగ్యానికి ప్రమాదమని నీ బాధ్యతగా భావించి కొన్ని నినాదాలు రాయండి? (ఏఎస్–3)
6. ఊపిరితిత్తులకు సంబంధించిన వ్యాధులు, నివారణ చర్యల గురించి డాక్టర్‌ను ఎలాంటి ప్రశ్నలు అడుగుతావు? (ఏఎస్–2)
7. కింది పటంలో ఎ, బి స్థానంలో ఉండాల్సిన భాగాలేవి? (ఏఎస్–5)



మహమ్మద్ సలీం షరీఫ్
మండల విద్యాధికారి, నడిగూడెం.
సూర్యాపేట జిల్లా -
9948506786.



8. ఏ వాయువు సున్నపునీరు రంగును పాలవలే తెల్లగా మారుస్తుంది? ఈ పరీక్షను ఏ సందర్భంలో ఉపయోగిస్తారు? (ఏఎస్–3)
9. కిణ్వనం లేదా పులియడం అనేది ఏ రకమైన శ్వాసక్రియగా నీవు భావిస్తావు? ఏవైనా రెండు ఉదాహరణలివ్వండి? (ఏఎస్–1)
10. క్లోరోఫిల్, హిమోగ్లోబిన్ మధ్య ఉండే అణువులు ఏవి? అవి ఏ విధంగా ఉపయోగపడతాయి? (ఏఎస్–1)
11. శ్వాసక్రియ విధానంలో డయాఫ్రమ్, పక్కటెముకల పాత్రను నీవు ఏ విధంగా అభినందిస్తావు? (ఏఎస్–6)
12. ఉపజిహ్వాక విధిని నీవు అతి ప్రధానమైనదిగా ఊహిస్తే అది సమంజసమేనని ఎలా సమర్థిస్తావు? (ఏఎస్–2)
13. పక్క పటంలోని రెండు పరీక్ష నాళికలలో ఏవి నింపబడి ఉన్నాయి?



1 మార్కు ప్రశ్నలు

1. లెవోయిజర్ తన ప్రయోగం ద్వారా విడిచే గాలిలో ఏ వాయువు ఉంటుందని తెలియజేశాడు? (ఏఎస్–1)
2. ఊపిరితిత్తుల క్రియాత్మక, నిర్మాణాత్మక ప్రమాణంగా దేనిని భావిస్తావు? (ఏఎస్–1)
3. స్వరపేటికను శబ్దపేటిక అనడాన్ని సమర్థిస్తూ వ్యాఖ్య రాయండి? (ఏఎస్–1)
4. రాత్రిపూట చెట్ల కింద పడుకోవద్దని పెద్దలు అంటుంటారు దానికి గల శాస్త్రీయ కారణం ఊహించి రాయండి? (ఏఎస్–2)
5. మానవ కండరాలలో ఏ ఆమ్లం చేరడం వల్ల అది కండర నొప్పికి దారి తీస్తుంది? (ఏఎస్–1)
6. అవాయు శ్వాసక్రియ ప్రయోగంలో వేడిచేసి చల్లార్చిన గ్లూకోజ్‌ను ఎందుకు ఉపయోగిస్తారు. ఊహించి తెల్పండి? (ఏఎస్–2)
7. శ్వాసక్రియ అనేది ఒక విధమైన దహనక్రియ అని ఏ శాస్త్రవేత్త పేర్కొన్నారు? (ఏఎస్–1)
8. శీతాకాలంలో చలికోటు వేసుకున్నప్పుడు వెచ్చగా ఉంటుంది? కారణం? (ఏఎస్–1)
9. మొక్కల్లో ఉండే పత్రాల్లో ముక్కు ఉంటుందని కౌశిక్ చెప్పాడు. మరి పత్రంలో ఉండే ఆ ముక్కు ఏమై ఉండవచ్చు? దాని గురించి రాయండి? (ఏఎస్–2)
10. ఆస్యకుహరం ఏ జీవిలో అదనపు శ్వాసావయవం? ఎందుకు? (ఏఎస్–1)
11. మాంగ్రూవ్ మొక్కలు దేని ద్వారా శ్వాసిస్తాయి? ఎందుకు? (ఏఎస్–1)

ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

ఆలేరు రూరల్: నూతన సంవత్సర వేడుకలను మండల ప్రజలు ఆదివారం రాత్రి నుంచి ఘనంగా జరుపుకున్నారు. సోమవారం మహిళలు ఇండ్ల ఎదుట అందమైన ముగ్గులు వేసి అలంకరించారు. స్వచ్ఛంద సంస్థలు, యువజన సంఘాల నేతలు కేక్ కట్‌చేసి సంబురాలను జరుపుకున్నారు. ఆయా కార్యక్రమాల్లో నాళం అయ్యప్ప, చింతకింది కృష్ణ, దాసి శంకర్, సముద్రాల శ్రీనివాస్, సరాబు సంతోష్, గంగధారి శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.



ఆలేరులో ముగ్గులు వేస్తున్న మహిళలు

రాజాపేటలో..: నూతన సంవత్సరాన్ని స్వాగతం పలుగుతూ సోమవారం మండలంలోని వివిధ గ్రామాల్లో సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రఘునాథపురం గ్రామంలో టీఆర్‌ఎస్ మహిళా విభాగం ఆధ్వర్యంలో కేక్ కట్‌చేసి స్వీట్లు పంపిణీ చేశారు. మండలంలో యువత ఎంతో ఉత్సహంగా నూతన సంవత్సర వేడుకల్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో టీఆర్‌ఎస్ నాయకురాలు నేరోళ్ల కళమ్మ, సరోజ, చంద్రకళ, లలిత, రాజమణి, నర్సమ్మ, లక్ష్మి, రాజమ్మ తదితరులు పాల్గొన్నారు.

తుర్కపల్లిలో..: మండల కేంద్రంతో పాటు గ్రామాల్లో ప్రజలు, యువకులు, చిన్నారులు నూతన సంవత్సర వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. యువకులు, చిన్నారులు కేక్ కట్‌చేసి సంబురాలు చేసుకున్నారు. వేకువజామున మహిళలు తమ ఇండ్ల ఎదుట రంగుల ముగ్గులను వేసి నూతన సంవత్సరానికి స్వాగతం పలికారు.

బొమ్మలరామారంలో..: నూతన సంవత్సర వేడుకల సందర్భంగా ఆదివారం రాత్రి కొత్త సంవత్సరాన్ని ఆహ్వానిస్తూ మండలంలోని పలు గ్రామాల్లోని ప్రజలు కేక్ కట్‌చేసి స్వీట్లు పంచుకొని ఘనంగా నిర్వహించారు. సోమవారం మండలంలోని చీకటిమామిడి తిరుమలనాథస్వామి, సాయిధామం, గట్టుమైసమ్మ ఆలయాలు భక్తులతో పోటెత్తాయి. ఆయా కార్యక్రమాల్లో ఎంపీపీ బొల్లంపల్లి తిరుపతిరెడ్డి, జడ్పీటీసీ మర్రి జయమ్మకృష్ణారెడ్డి, వైస్ ఎంపీపీ కూకుట్ల శ్రీశైలం, టీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు గూదె బాల్‌నర్సింహ, ఉపాధ్యక్షులు రామిడి రాంరెడ్డి, బొల్లంపల్లి జైపాల్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి వేముల సురేందర్‌రెడ్డి, ధీరావత్ రాజన్‌నాయక్, కుర్మిళ్ల దామోదర్‌గౌడ్, పలు గ్రామాల ఎంపీటీసీలు,సర్పంచ్‌లు ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

మోటకొండూర్‌లో..: నూతన సంవత్సర వేడుకలు మండలంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంతో పాటు గ్రామాల్లో స్థానిక ప్రజా ప్రతినిధులు, యువత, విద్యార్థులు కేక్ కట్‌చేసి నూతన సంవత్సరాన్ని ఆనందంగా ఆహ్వానించారు. ఆదివారం అర్ధరాత్రి నుంచి యువకులు సంబురాలు ప్రారంభించారు. ఉదయాన్నే యువతులు ముంగిళ్లను రంగవళ్లులతో అలంకరించారు.

ఆత్మకూరు(ఎం)లో..: మండలంలో నూతన సంవత్సర వేడుకలు సోమవారం ఆనందంగా జరుపుకున్నారు. యువత కేక్‌లు కట్‌చేసి, గ్రీటింగ్ కార్డులు పంచుకొని నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఆదివారం అర్ధరాత్రి పటాకులు పేల్చి సంబురాలు జరుపుకున్నారు. సోమవారం దేవాలయాలు కిటకిటలాడాయి. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ఎస్సై కె.యాదగిరిగౌడ్ ఆధ్వర్యంలో పెట్రోలింగ్ నిర్వహించారు.



తుర్కపల్లిలో కేక్ కట్‌చేసిన సెల్ఫీ దిగుతున్న యువకులు



సోలిపేటలో కేక్ కట్‌చేస్తున్న ఎంపీటీసీ రామస్వామి



ఆలేరులో కేక్ కట్‌చేస్తున్న నాయకులు

ఘనంగా వెంకటేశ్‌గౌడ్ జన్మదిన వేడుకలు



వెంకటేశ్‌గౌడ్ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న నాయకులు

రాజాపేట: టీఆర్‌ఎస్ మండల ప్రధాన కార్యదర్శి కోరుకొప్పుల వెంకటేశ్‌గౌడ్ జన్మదిన వేడుకలు సోమవారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు కేక్ కట్‌చేసి స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జడ్పీటీసీ నాగిర్తి రాజిరెడ్డి, సర్పంచ్‌ల ఫోరం మండలాధ్యక్షుడు చామకూర గోపాల్‌గౌడ్, సర్పంచ్ రామిండ్ల నరేందర్, ఆత్మ రాష్ట్ర కమిటీ సభ్యుడు బిల్ల శ్రీనివాస్, ఠాకూర్ ప్రమోద్‌సింగ్, కనకరాజు తదితరులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

తుర్కపల్లి: మండలంలోని ఇబ్రహీంపూర్‌గ్రామానికి చెందిన బూరుగు సోమయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా ఆయన కుటుంబ సభ్యులకు సోమవారం తెలంగాణ పరిరక్షణ సమితి రాష్ట్ర కన్వీనర్ కల్లూరి రామచంద్రారెడ్డి తరపున కల్లూరి యువసేన సభ్యులు రూ.5వేలు అందజేశారు. కార్యక్రమంలో నర్సింహారెడ్డి, కమలాకర్, కనకరాజు తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలను ప్రజలకు చేర్చాలి



సమావేశంలో మాట్లాడుతున్న రంగారెడ్డి

ఆత్మకూరు(ఎం): ముఖ్యమంత్రి కేసీఆర్ చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలకు చేర్చడానికి యువజన విభాగాన్ని గ్రామస్థాయిలో బలోపేతం చేస్తామని టీఆర్‌ఎస్ యూత్ మండల అధ్యక్షుడు యాస రంగారెడ్డి అన్నారు. మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో సోమవారం మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి యువజన విభాగం సభ్యులు కృషి చేయాలన్నారు. గ్రామాల్లో సమస్యలను సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధుల దృష్టికి తీసుకుపోవాలని కోరారు. సమావేశంలో పాశం శేఖర్, చంద్రశేఖర్, ఉదయ్, అశోక్, పరశురాములు తదితరులు పాల్గొన్నారు.

గొల్లకుర్మల సంక్షేమానికి సీఎం కేసీఆర్ కృషి

ఆత్మకూరు(ఎం): దేశంలో ఎక్కడాలేని విధంగా ముఖ్యమంత్రి కేసీఆర్ చేపట్టిన సబ్సిడీపై గొర్రెల పంపిణీ పథకాన్ని సద్వినియోగం చేసుకొని గొర్రెలకాపర్లు ఆర్థికంగా ఎదగాలని గొర్రెల కాపరుల సంఘం మండల అధ్యక్షుడు కోరె భిక్షపతి అన్నారు. సోమవారం మండల కేంద్రంలో జరిగిన సంఘం సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వం పంపిణీ చేసిన గొర్రెలను పెంపుచేసుకోవాలని కోరారు. సబ్సిడీపై పంపిణీ చేసిన గొర్రెలను అమ్మినవారిపై, కొన్న వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తారని అన్నారు. సమావేశంలో గొర్లకాపర్ల సంఘం మండల, గ్రామ నాయకులు జట్ట శ్రీశైలం, కనకయ్య, మల్లేషం, యాదయ్య, మల్లయ్య, అయ్యాలం, బీరప్ప, రమేశ్, అశోక్, సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న భిక్షపతి

శబరిమలకు తరలిన అయ్యప్ప స్వాములు

బొమ్మలరామారం: మండల కేంద్రంలోని మాలధారులు సోమవారం మోహన్‌గురుస్వామి ఆధ్వర్యంలో ఇరుముడులు ధరించి శబరిమల దర్శనానికి బయలుదేరారు. ఉదయం నుంచి స్థానిక రామాలయంలో అయ్యప్ప విగ్రహానికి పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో వెంకటేశ్‌చారి, విజయ్, మహేశ్, దయాకర్‌రెడ్డి, గోపిచారి, గణేష్, భాస్కర్, ఐలయ్య, రాము, సత్యనారాయణ, శ్రీను, దామోదర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



ఇరుముడితో అయ్యప్ప మాలధారులు

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

బొమ్మలరామారం: సోలిపేట గ్రామంలోని 11కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలోని గ్రామాలకు నేడు ఉదయం 9 నుంచి సాయంత్రం 4గంటలకు వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని ఏఈ సదయ్య సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. సబ్‌స్టేషన్లో మరమ్మతుల నేపథ్యంలో తిమ్మాపూర్, చీకటిమామిడి, బండకాడిపల్లి, ప్యారారం, సోలిపేట, బోయిన్‌పల్లి తదితర గ్రామాలకు కరెంటు సరఫరా నిలిపివేయనున్నట్లు పేర్కొన్నారు. ప్రజలు ఈ విషయం గమనించాలని ఆయన కోరారు.

మంత్రి జగదీశ్ రెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలు

ఆలేరు రూరల్: టీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు ఆకవరం మోహన్‌రావు రాష్ట్ర విద్యుత్, ఎస్సీ సంక్షేమశాఖల మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డిని సోమవారం హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో టీఆర్‌ఎస్ మండల ప్రధాన కార్యదర్శి కోటగిరి ఆంజనేయులు, నాయకులు దూడం మధు, ఎండీ మదార్ తదితరులు పాల్గొన్నారు.



మంత్రికి శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు

మార్కెట్ సమాచారం

కూరగాయల ధరలు

టమాట	₹10	దోసకాయ	₹15
వంకాయ	₹24	ఆలుగడ్డ	₹26
బెండ	₹36	చిక్కుడు	₹46
పచ్చిమిర్చి	₹45	క్యారెట్	₹40
బీరకాయ	₹40	కీరదోసకాయ	₹32
కాకరకాయ	₹35	బీట్‌రూట్	₹35
దొండకాయ	₹24	క్యాప్సికం	₹34
గోకరకాయ	₹32	బీన్స్	₹45
క్యాబేజి	₹32	ఉల్లిగడ్డ	₹40
ఆనక్కాయ(1)	₹10	చామగడ్డ	₹30

చేపలు		నాటుకోడి	₹240
బొచ్చె, రవ్వ	₹150	**గుడ్లు**	
కొర్రమీను	₹450	గుడ్డు	₹5.00
బురదమట్టలు	₹250	డజన్‌కు	₹56
చికెన్		**మటన్**	
లైవ్ కోడి	₹115	మేక	₹500
బోన్‌లెస్	₹235	పొట్టేల్	₹550
స్కిన్‌లెస్	₹196	బోటి	₹250

సినిమాలు

లక్ష్మి: (యాదగిరిగుట్ట) : MCA (మిడిల్ క్లాస్ అబ్బాయ్)

గ్యాస్ సమాచారం

ఆలేరు రూరల్... జనవరి 1న బుక్ చేసుకున్న భారత్ గ్యాస్ వినియోగదారులకు మంగళవారం సిలిండర్లు సరఫరా చేస్తారు. వివరాల కోసం, ఆన్‌లైన్ నెంబర్ 9440156789. ల్యాండ్‌లైన్ నెంబర్ 08685-281111.సెల్ నెంబర్ 8465045678.

- **ఆత్మకూర్(ఎం)...** మండలంలో వినియోగదారులకు మంగళవారం సిలిండర్లు ఇస్తారు. ఆన్‌లైన్ నెంబర్ :9440156789. ల్యాండ్ లైన్ నెంబర్ : 086 94-287267.
- **తుర్కపల్లిలో...** శ్రీ వైష్ణవి గ్యాస్ డిస్ట్రిబ్యూటర్ వినియోగదారులకు మంగళవారం గ్యాస్ సిలిండర్లను అందజేస్తారు. నూతన కనెక్షన్ల కోసం సంప్రదించాల్సిన నెంబర్లు 9550195232, 9912305419.
- **రాజాపేటలో...** మండల వినియోగదారులకు మంగళవారం సిలిండర్లు ఇస్తారు. సంప్రదించాల్సిన ఫోన్ నెంబర్ 08685248248.

– ఆలేరు రూరల్



యాదాద్రిలో నేడు..

- యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహస్వామి వారి ఆలయాన్ని ఉదయం 4.00 గంటలకు తెరుస్తారు.
- ఉదయం 4.00 గంటల నుంచి 4.30 వరకు సుప్రభాత సేవ నిర్వహిస్తారు.
- ఉదయం 4.30 గంటల నుంచి 5.00 వరకు బిందెతీర్థం–ఆరాధన..
- ఉదయం 5.00 గంటల నుంచి 5.30 వరకు బాలబోగం(ఆరగింపు)..
- ఉదయం 5.30 గంటల నుంచి 7.30 వరకు సర్వ దర్శనాలు..
- ఉదయం 7.30 గంటల నుంచి 8.15 వరకు నిజాభిషేకం..
- ఉదయం 8.15 నుంచి 8.45 వరకు సహస్రనామార్చన..
- ఉదయం 8.45 నుంచి మధ్యాహ్నం 12.00 వరకు సర్వదర్శనములు..
- మధ్యాహ్నం 12.00 నుంచి 12.30 వరకు మహారాజబోగం(ఆరగింపు)..
- మధ్యాహ్నం 12.30 నుంచి 3.00 వరకు సర్వదర్శనాలు..
- మధ్యాహ్నం 3.00 నుంచి 4.00 వరకు ద్వారబంధనం..
- సాయంత్రం 4.00 నుంచి 5.00 వరకు ప్రత్యేక దర్శనాలు..
- సాయంత్రం 5.00 నుంచి 7.00 వరకు సర్వ దర్శనాలు..
- రాత్రి 7.00 నుంచి 7.30 వరకు తిరువారాధన..
- రాత్రి 7.30 నుంచి 8.15 వరకు సహస్రనామార్చన..
- రాత్రి 8.15 నుంచి 9.00 వరకు సర్వదర్శనాలు..
- రాత్రి 9.00 నుంచి 9.30 వరకు మహానివేదన(ఆరగింపు)..
- రాత్రి 9.30 నుంచి 9.45 వరకు శయనోత్సవం అనంతరం ద్వారబంధనం..

పాతగుట్టలో..

- ఉదయం 5 గంటలకు సుప్రభాతం..
- 5.30 గంటలకు ఆరాధన, బిందె తీర్థం..
- 6.15 గంటలకు బాలబోగము..
- 6.45 గంటలకు సర్వదర్శనాలు..
- 8 గంటలకు నిజాఅభిషేకం..
- 8.30 గంటలకు సహస్రనామార్చన..
- 9 గంటలకు సర్వదర్శనాలు..
- మధ్యాహ్నం 12 గంటలకు మహారాజబోగం..
- 12.30 గంటలకు సర్వదర్శనాలు..
- మ. ఒంటిగంటకు ద్వారబంధనము..
- 2 –3 గంటల వరకు ప్రత్యేక దర్శనాలు..
- 3 గంటల నుంచి సర్వ దర్శనాలు..
- 5.30 గంటలకు అలంకార సేవోత్సవం ..
- 6.45 గంటలకు ఆరాధన, సహస్రనామార్చన ..
- 7.30 గంటలకు నివేదన..
- 8 గంటలకు ద్వార బంధనము ..

– యాదగిరిగుట్ట టౌన్

మత్స్యగిరి గుట్టలో..



- వలిగొండ మండలం వెంకటాపురంలోని శ్రీ మత్స్యగిరి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ఉదయం 5.30 గంటలకు సుప్రభాత సేవ..
- 6.00 గంటలకు స్వామి నిజాభిషేకం..
- 7 గంటలకు అర్చన కార్యక్రమాలు..
- 8.30 గంటలకు తీర్థగోష్టి..
- 9 గంటలకు దర్శనం, అర్చనలు ఆరంభం..
- 12గంటలకు మహానైవేద్యం ..
- 5గంటలకు విష్ణు సహస్ర నామ పారాయణము,
- 5.30 గంటలకు నైవేద్యం,తీర్థగోష్టి..
- 6.00 గంటలకు ద్వార బంధనాలు..

– వలిగొండ

కొనసాగుతున్న శిరిడీసాయి ఉత్సవాలు

భువనగిరిరూరల్ : సాధనతోనే మనిషికి నిరుద్ధస్థితి సాధ్యమవుతుందని సిద్ధగురు రమణానంద మహర్షి అన్నారు. నాగిరెడ్డిపల్లి గ్రామ పరిధిలోని శివశక్తి అనుగ్రహ పీఠం రమణేశ్వరంలో నిర్వహిస్తున్న శిరిడీ సాయి శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన కార్యక్రమాల్లో సోమవారం ఆయన పాల్గొని భక్తులకు ఉపాసన, సిద్ధ గురు ఆధ్వర్యంలో హోమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ సాయిబాబాకు అత్యంత ప్రియ శిష్యుడు ఉపాసనిబాబా అని పేర్కొన్నారు. నియమ నిష్ఠలతో గురు సేవకులుగా ఉండే వారు నిరుద్ధ స్థితికి చేరుకుంటూన్నారు. ఈ సందర్భంగా నూతన సంవత్సర వేడుకలను నిర్వహించారు. వివిధ ప్రాంతాల చెందిన వేలాది మంది భక్తులు పాల్గొన్నారు.





రమణేశ్వరంలో హోమం నిర్వహిస్తున్న రమణానంద మహర్షి

భారత జవాన్‌పై కాల్పులు దారుణం

భువనగిరిఅర్బన్: పాకిస్తాన్ సైనికులు భారత జవాన్‌పై కాల్పులు జరుపడం దారుణమని, దీన్ని అన్ని పార్టీలు ఖండించాలని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు మాయ దశరథ అన్నారు. సోమవారం బీజేపీ యువమోర్చా ఆధ్వర్యంలో పట్టణంలోని వినాయక చౌరస్తాలో పాకిస్తాన్ జెండాను తగులబెట్టారు. కార్యక్రమంలో నాయకులు వెల్దుర్తి రఘునాథ్, కోళ్ల భిక్షపతి, బలరాం, శ్రీధర్, వాస నర్సింగ్‌రావు, మంగు నర్సింహరావు, రాజు, స్వామి, శ్రీశైలం, హరి, వీరేశం, భాస్కర్, శంకర్, చింటు, హరి కుమార్ పాల్గొన్నారు.

పోరుగర్జనను విజయవంతం చేయండి



మాట్లాడుతున్న రజక సంఘం నాయకులు

వలిగొండ: హైదారాబాద్‌లో ఈ నెల 7న నిర్వహించే పోరు గర్జన సభను విజయవంతం చేయాలని రజక సంఘం నాయకులు పిలుపునిచ్చారు. ఈ మేరకు సోమవారం మండల కేంద్రంలో ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో రజక సంఘం నాయకులు గరిసె రవి, మైసొల్ల మచ్చగిరి, నర్సింహ, ఎలిమినేటి సత్యనారాయణ పాల్గొన్నారు.

ఎస్ఎఫ్ఐ పట్టణ కమిటీ ఎన్నిక

వలిగొండ : ఎస్ఎఫ్ఐ పట్టణ కమిటీ ఎన్నికైంది. అధ్యక్షుడిగా ఉమేశ్, కార్యదర్శిగా ఉదయ్, ఉపాధ్యక్షులుగా అరవింద్, అఫ్రాజ్, జహంగీర్, సహాయ కార్యదర్శిగా మహేశ్, చందు, మల్లం నగేశ్, కమిటీ సభ్యులుగా భాస్కర్, సమ్మత్ నరేశ్, ఉమేశ్, శివ, విక్రమ్, శ్యామ్‌తో పాటు 16 మంది కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వనం రాజు, వెంకటేశం, మండల అధ్యక్షుడు దారిదాస్ మనోహర్ పాల్గొన్నారు.

మల్లయ్యను పరామర్శించిన రాజగోపాల్‌రెడ్డి

భువనగిరిఅర్బన్ : పట్టణంలోని హనుమాన్‌వాడకు చెందిన చింతల మల్లయ్య కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. ఆయనను సోమవారం ఎమ్మెల్సీ కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి పరామర్శించారు. ఆయన వెంట పీసీసీ మాజీ రాష్ట్ర కార్యదర్శి తంగళ్లపల్లి రవికుమార్, నాయకులు పిట్టల బాల్‌రాజ్, చిన్నం కిష్టయ్య, నజీర్, యాదగిరి, శ్రీను, బాలమల్లేశ్, ప్రేమ్‌కుమార్, కిష్టయ్య, హరియాదవ్, గంగదేవి బాల్‌రాజ్, తాయర్, ఫయాజ్, కిట్టు, సంతోష్, సల్లావుద్దీన్ పాల్గొన్నారు.

టీడీపీ గ్రామ కమిటీ ఎన్నిక

రామన్నపేట : పార్టీ బలోపేతం చేయడానికి ప్రతి ఒక్క కార్యకర్త కష్టపడి పనిచేయాలని టీడీపీ మండల అధ్యక్షుడు నీల యాదయ్య అన్నారు. సోమవారం మండలంలోని నిధాన్‌పల్లి గ్రామంలో నూతన గ్రామ కమిటీ ఎన్నిక నిర్వహించారు. టీడీపీ గ్రామ శాఖ అధ్యక్షుడు ఆరేమల్లయ్య, ఉపాధ్యక్షుడిగా వరకాల లింగయ్య, కార్యదర్శి చల్లా రమేష్, కోశాధికారిగా నారపాక ధర్మయ్య, కమిటీ సభ్యులు పర్వతాలు, సోములు, కోటయ్య, లతీఫ్, సుజాత, రాధిక పాల్గొన్నారు.



గ్రామ కమిటీ టీడీపీ నాయకులు

మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం



మృతుడి కుటుంబ సభ్యులకు ఆర్థికసాయం అందజేస్తున్న జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జడల అమరేందర్‌గౌడ్

భువనగిరిరూరల్ : మండలంలోని అనంతారం గ్రామానికి చెందిన జిన్న వెంకటేశం ఇటీవల గుండెపోటుతో మృతి చెందాడు. అతడి కుటుంబానికి పైళ్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూ.10వేల ఆర్థిక సహాయాన్ని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ డాక్టర్ జడల అమరేందర్‌గౌడ్ సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజల సమస్యల పరిష్కారంలో ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి ముందున్నారన్నారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ విఠల్ రఘురామయ్య, టీఆర్ఎస్ జిల్లా నాయకులు కొలుపుల అమరేందర్, మండల ప్రధాన కార్యదర్శి చిందం మల్లికార్జున్, గ్రామశాఖ అధ్యక్షుడు చిందం హరిబాబు, సర్పంచ్‌ల ఫోరం డివిజన్ అధ్యక్షుడు అబ్బగాని వెంకట్‌గౌడ్, సర్పంచ్ కట్కూరి భాగ్యమ్మజంగయ్య గౌడ్, నాయకులు పాటి జగన్మోహన్‌రెడ్డి పాల్గొన్నారు

ఘనంగా బాల్‌రాజ్ జన్మదిన వేడుకలు



కేక్ కట్ చేస్తున్న జిల్లా జేఏసీ నాయకులు

భువనగిరిఅర్బన్ : పట్టణంలోని ఆర్‌కే భవన్‌లో రాష్ట్ర బీసీ జేఏసీ చైర్మన్ దూదిమెట్ల బాల్‌రాజ్ జన్మదిన వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. జేఏసీ జిల్లా అధ్యక్షుడు పోతుల వెంకటేశ్‌యాదవ్ ఆధ్వర్యంలో కేక్ కట్‌చేశారు. కార్యక్రమంలో గౌరవ అధ్యక్షుడు అదిశెట్టి రమేశ్‌యాదవ్, మార్కెట్ కమిటీ డైర్టకర్ కంకల కిష్టయ్య, టీఆర్ఎస్ జిల్లా నాయకులు పుట్ట వీరేశ్‌యాదవ్, నల్లమాస రాజుగౌడ్, పట్టణ ప్రధానకార్యదర్శి నక్కల చిరంజీవియాదవ్, శ్రీశైలంయాదవ్, నవీన్, మురళీ, ఆంజనేయులు పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం ఏర్పాటు

చౌటుప్పల్ రూరల్ : మత్స్యపారిశ్రామిక సహకార సంఘం గ్రామ నూతన కార్యవర్గాన్ని మండలపరిధిలోని దేవలమ్మనాగారం గ్రామంలో సోమవారం ఎన్నుకున్నారు. గ్రామశాఖ అధ్యక్షుడిగా గట్టు రామచంద్రం, ఉపాధ్యాక్షుడిగా చింతల నర్సింహ, ప్రధానకార్యదర్శిగా గట్టు రమేశ్, డైరెక్టర్లుగా గట్టు బుచ్చయ్య, గట్టు సత్యనారాయణ, గట్టు ముత్తయ్య, జిన్నమోని మారయ్య, గట్టు నాగేశ్వర్, గట్టు రామచంద్రంలు ఎన్నికయ్యారు. కార్యక్రమంలో ఆ సంఘం మాజీ అధ్యక్షుడు గట్టు సుధాకర్, జి.మల్లేశ్, వెంకటేశం, ఎల్లయ్య, భిక్షం, ముత్తయ్య, జి.రమేశ్, శ్రీరాములు, ఉపేందర్, శేఖర్, వీరేశ్, శ్రీను, లింగస్వామి పాల్గొన్నారు.

5న వివేకానంద యువజనోత్సవాలు

సంస్థాన్‌నారాయణపురం : వివేకానంద జయంతిని పుష్కరించుకొని ఈ నెల 5న మర్రిగూడెంలో వివేకానంద యువజనోత్సవాలు నిర్వహించబడుతాయని సహస్రవేదిక సేవాసమితి అధ్యక్షుడు కల్లెట్ల అరుణ్‌సాగర్ సోమవారం ప్రకటనలో తెలిపారు. కార్యక్రమానికి ప్రముఖ న్యాయవాదులు, వక్తలు, ప్రజాప్రతినిధులు హాజరౌతారని ప్రజలు, యువజన సంఘాల సభ్యులు అధికసంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు.

3 నుంచి 5 వరకు గ్రామ సభలు నిర్వహించాలి

మోత్కూరు: మోత్కూరు, అడ్డగూడూరు మండలాల్లో ఆయా గ్రామ పంచాయతీల్లో 3తేదినుంచి 5వ తేది వరకు గ్రామ పంచాయతీ గ్రామ సభలను నిర్వహించాలని ఎంపీడీఓ కె వెంకట్‌నర్సయ్య సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. సర్పంచుల అధ్యక్షతన జరగనున్న పంచాయతీ సభలను పంచాయతీ కార్యదర్శులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, సమభావన సంఘాల ప్రతినిధులు, మహిళలు, యువజన సంఘాల ప్రతినిధులు పాల్గొని విజయ వంతం చేయాలని కోరారు.

నూతన సంవత్సర
శుభాకాంక్షలు


భువనగిరిటౌన్ : సీఎం కేసీఆర్‌ను కలిసిన నార్మాక్స్ చైర్మన్ జితేందర్‌రెడ్డి. చిత్రంలో ఎంపీ బూరనర్సయ్య గౌడ్, ఎమ్మెల్యేలు భాస్కర్‌రావు, రవీందర్‌నాయక్


రామన్నపేట : మంత్రి జగదీశ్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు


ఆత్మకూరు(ఎం) : కేక్ కట్ చేస్తున్న చిన్నారులు


భూదాన్‌పోచంపల్లి : ఎమ్మెల్యే శేఖర్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతున్న నేతలు


భూదాన్‌పోచంపల్లి : దేశ్‌ముఖ సాయిబృందావనంలో కిక్కిరిసిన భక్తులు


మోటకొండూరు : కేక్ కట్ చేస్తున్న యువతీయువకులు


చౌటుప్పల్ : ముగ్గులు వేస్తున్న యువతులు


రాజాపేట : కేక్ కట్ చేస్తున్న టీఆర్‌ఎస్ మహిళా నేతలు


చౌటుప్పల్ : సీతారామచంద్రస్వామి దేవాలయంలో క్యూ కట్టిన ప్రజలు


మోత్కూరులో..


అడ్డగూడూరు : ఎమ్మెల్యే కిశోర్‌కుమార్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న నేతలు


చౌటుప్పల్ రూరల్ : ఎల్‌ఐసీ కార్యాలయంలో...




సీఎం కేసీఆర్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ మందుల సామేల్, వివిధ మండలాలకు చెందిన నేతలు






సీఎం కేసీఆర్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న డిప్యూటీ సీఎంలు మహమూద్ అలీ, కడియం శ్రీహరి, డిప్యూటీ స్పీకర్ పద్మాదేవేందర్‌రెడ్డి, మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్

సీఎంకు శుభాకాంక్షల వెల్లువ

నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని ప్రగతి భవన్‌లో సోమవారం పలువురు ప్రముఖులు, ప్రజాప్రతినిధులు, అధికారులు ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావును కలిశారు. పూల బొకేలు అందించి శుభాకాంక్షలు తెలిపారు.




మంత్రులు పోచారం శ్రీనివాస్‌రెడ్డి, మహేందర్‌రెడ్డి ..



సీఎంను కలిసిన మంత్రి నాయిని నర్సింహారెడ్డి, ఎమ్మెల్సీ శ్రీనివాస్‌రెడ్డి, ఖనిజ వనరుల అభివృద్ధి సంస్థ చైర్మన్ శేరి సుభాష్‌రెడ్డి, మిషన్ భగీరథ చైర్మన్ వేముల ప్రశాంత్‌రెడ్డి తదితరులు



మంత్రి లక్ష్మారెడ్డి



ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు నిరంజన్‌రెడ్డి



చీఫ్ సెక్రెటరీ ఎస్పీ సింగ్



ప్రగతి భవన్‌లో అభివాదం చేస్తున్న సీఎం కేసీఆర్

చౌటుప్పల్
ntnews.com ntyadadri.com

'మానవతా దృక్పథం అలవర్చుకోవాలి'



దుప్పట్లు పంపిణీ చేస్తున్న సర్పంచ్ అంజమ్మ, ఫౌండేషన్ సభ్యులు

సంస్థాన్‌నారాయణపురం : ప్రతి ఒక్కరు మానవతా దృక్పథం అలవర్చుకోవాలని సర్పంచ్ ఏర్పుల అంజమ్మ, గురూజీ ఎస్ఎల్ నారాయణమూర్తి అన్నారు. చౌటుప్పల్ అమ్మానాన్న ఆశ్రమం చైర్మన్ గట్టు శంకర్ ఆధ్వర్యంలో సోమవారం మానవత్వ సేవా ట్రస్టును గురూజీ ఎస్ఎల్ నారాయణమూర్తి, సర్పంచ్ ఏర్పుల అంజమ్మ ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామాభివృద్ధి, నిరుపేదలకు సేవ చేయడానికి నూతన ట్రస్టులు ఏర్పాటు చేయడం శుభ పరిణామమన్నారు. హరితహారంలో భాగంగా గ్రామంలో రోడ్డుకు ఇరువైపుల మొక్కలను నాటడం వంటి కార్యక్రమాలు చేపడుతున్నందుకు గట్టు శంకర్‌కు అభినందనలు తెలిపారు. గురూజీ నారాయణమూర్తి మాట్లాడుతూ నలుగురికి సేవచేయాలని అనుకోవడం మంచి కార్యక్రమమన్నారు.ట్రస్టు చైర్మన్ శంకర్ మాట్లాడుతూ అన్ని మండలాల మాదిరిగా నారాయణపురం మండలాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దడం కోసమే ట్రస్టు ఏర్పాటు చేశామన్నారు. మండల పరిషత్ కార్యాలయం వద్ద రాగి మొక్క నాటి నీరు పోశారు.విన్నర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 150 మంది వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో రామలింగేశ్వర ఆలయ కమిటీ చైర్మన్ వడ్డేపల్లి రాములు సాగర్,ప్రాచీన శివాయం కమిటీ చైర్మన్ పల్లె సీతారాంరెడ్డి, ఇడుకుల్ల సురక్షితం, ట్రస్టు సభ్యులు గిరి, రవి, రఘుపతి, రహీం షరీఫ్, రాచకొండ రమేశ్, కొండ వెంకటేశం, విన్నర్ ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.



మొక్క నాటుతున్న గురూజీ నారాయణ,సర్పంచ్ అంజమ్మ, శంకర్

దవాఖానకు మంచాలు, పరికరాలు

రామన్నపేట: ప్రభుత్వ దవాఖానలో అధునాతన మంచాలతో కొత్త శోభ సంతరించుకుంది. ప్రజల సౌకర్యార్థం అధునాతన పరికరాలను అమలు చేయడం హర్షణీయమని నకిరేకల్ టీఆర్ఎస్వీ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి చినపాక రమేశ్ తెలిపారు. సోమవారం టీఆర్ఎస్వీ మండల సమావేశానికి ఆయన హాజరైనారు. తెలంగాణ ప్రభుత్వం చేతల ప్రభుత్వమని, అన్నిరంగాల్లో అభివృద్ధి పనులు సాగుతున్నాయని, ప్రతి ఒక్కరూ మండలాభివృద్ధికి సహకరించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో టీఆర్ఎస్వీ నాయకులు ఏటెల్లి పరమేశ్, హరీశ్, గణేశ్ పాల్గొన్నారు.

బీజేపీ సీనియర్ సిటిజన్స్‌సెల్

రాష్ట్ర జాయింట్ కన్వీనర్‌గా కృష్ణ మూర్తి



రామన్నపేట :బీజేపీ వయోవృద్ధుల విభాగం రాష్ట్ర జాయింట్ కన్వీనర్‌గా బట్టే కృష్ణమూర్తిని నియమించినట్లు ఆ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు నకిరేకంటి మొగులయ్య తెలిపారు. సోమవారం మండలకేంద్రంలో సమావేశంలో ఆయన మాట్లాడుతూ పట్టణానికి చెందిన కృష్ణమూర్తి పార్టీలో సీనియర్ నాయకుడని, 30 ఏండ్లుగా పార్టీకి సేవలు అందిస్తున్నారని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు రైతులకు, ప్రజలకు అవగాహనకు కృషి చేయాలని ఆయన కోరారు. ఆయన చేస్తున్న పనులకు గుర్తించి ఈ బాధ్యతను బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ లక్ష్మణ్ అప్పగించినట్లు తెలిపారు. కృష్ణమూర్తి నియామకం పట్ల పలువురు నేతలు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కన్నెకంటి వెంకటేశ్వరచారి, గార్ధసు సురేశ్, గురుకు సైదులు, ముత్యాలు, లక్ష్మణ్ పాల్గొన్నారు.

ఘనంగా ఆంగ్ల సంవత్సరాది వేడుకలు

- అలరించిన రంగవల్లులు
- కిటకిటలాడిన ఆలయాలు

చౌటుప్పల్, నమస్తేతెలంగాణ : మండల వ్యాప్తంగా న్యూ ఇయర్ వేడుకలు అంబరాన్నంటాయి. ప్రతి ఒక్కరు ఒకరికొకరు న్యూఇయర్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. కొత్త సంవత్సరాన్ని పురస్కరించుకొని దేవాలయాలు పట్టణ వాసులతో కిటకిటలాడాయి. మహిళలు తమ ఇండ్ల ముందు అందమైన ముగ్గులు వేశారు.

చౌటుప్పల్ రూరల్ : నూతన సంవత్సర వేడుకలను మండలపరిధిలోని లక్కారం ఎల్ఐసీ కార్యాలయంలో సోమవారం సిబ్బంది, ఏజెంట్లు ఘనంగా జరువుకున్నారు. ఈ సందర్భంగా కేక్‌కట్ చేసి ఒకరికొకరు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకున్నారు. కార్యక్రమంలో సంస్థ ఏబీఎం డి.కొట్యానాయక్, సిబ్బంది బబిత, జీవీ నారాయణరావు, సీహెచ్ బాలనర్సింహ, జి.భాస్కర్‌రాజు, పద్మారెడ్డి పాల్గొన్నారు.

అడ్డగూడూరు:తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్‌ను మండల టీఆర్ఎస్ నాయకులు సోమవారం నల్గొండలోని అతని నివాసంలో కలుసుకొని నూతన సంవత్సర శుభాకాంక్షాలు తెలిపారు.ఎమ్మెల్యేని కలిసిన వారిలో టీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పొన్నాల వెంకటేశ్వర్లు, అడ్డగూడూరు ఎంపీటీసీ పూలపెల్లి జనార్దన్‌రెడ్డి, మండల నాయకుడు కొమ్మిడి ప్రభాకర్‌రెడ్డి, అడ్డగూడూరు టీఆర్ఎస్ పట్టణ శాఖ అధ్యక్షుడు వడకాల రణధీర్‌రెడ్డి పాల్గొన్నారు.

ప్రధాన చౌరస్తాల వద్ద కేక్ కట్ చేసి పటాకులు కాల్చుతూ సంబురాలు చేసుకున్నారు. స్వీట్లను పంచుకొని పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకున్నారు. గ్రామాల్లో ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా ఎస్సై శివనాగప్రసాద్ ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు ఏర్పాటుచేశారు.

జాగృతి ఆధ్వర్యంలో కోలాటం

జాగృతి అధ్వర్యంలో మానాయికుంట గ్రామంలో ఆదివారం రాత్రి మహిళలు కోలాటం ఆడారు.జాగృతి గ్రామ కన్వీనర్ ఉప్పల సైదులు ఆధ్వర్యంలో కేక్‌కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.ఉప్పల సైదులు మాట్లాడుతూ జాగృతి ద్వారా గ్రామాభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు.అంతరించి పోతున్న కళలను టీఆర్ఎస్ ప్రభుత్వం వెలుగులోకి తీసుకు రావడం శుభసూచకమన్నారు.సర్పంచ్ కడారి సైదులు , గ్రామస్తులు పాల్గొన్నారు.



చౌటుప్పల్‌లో వాకిళ్లలో వేసిన ముగ్గులు

మోత్కూరు: వేడుకలను యువకులు జోస్‌తో కేక్‌లను కట్ చేసి 2018 వేడుకలను స్వాగతం పలికారు. సోమవారం ఉదయం మహిళలు తమ ఇంటి ఎదుట నూతన సంవత్సర ముగ్గులు వేసి ఉత్సవాలను పండుగ వాతావరణంలో జరుపుకున్నారు. మండల కేంద్రంలోని శ్రీ రామలింగేశ్వరా స్వామి ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలను చేశారు. కొండగడప, దాచారం, బుజిలాపురం గ్రామాల్లో ఆలయాల్లో భక్తులు పూజలను చేసి మొక్కులు చెల్లించుకున్నారు. రామలింగేశ్వర ఆలయ కమిటీ ఆధ్యక్షుడు గుండగోని రామచంద్రుగౌడ్, సర్పంచ్ బయ్యని పిచ్చయ్య, ఎంపీటీసీ జంగ శ్రీను, వార్డు సభ్యులు, అయ్యప్పస్వాములు పాల్గొన్నారు.

మోత్కూరు : సీఎం కేసీఆర్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలను రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ మందుల సామేలు తెలిపారు. సీఎం క్యాంప్ కార్యాలయంలో సోమవారం కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా సీఎం కేసీఆర్ ఆశీర్వాదాన్ని సామేలు తీసుకున్నట్లు తెలిపారు.

రామన్నపేట: రాష్ట్ర విద్యుత్, షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ మంత్రి గుండ్లకంట్ల జగదీశ్ రెడ్డి, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశంలను టీఆర్ఎస్ మండల నాయకులు సోమవారం మంత్రి నివాసంలో కలిసి పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ నాయకులు మండలాభివృద్ధికి అధిక నిధులు మంజూరు చేయాలని మంత్రిని కోరారు. పార్టీ మండలాధ్యక్షుడు గంగుల రాజిరెడ్డి, నాయకులు జినుకల ప్రభాకర్, కక్కిరేని విజయ్, ఆకవరపు మధుబాబు, బత్తుల కృష్ణగౌడ్, ఎండీ అక్రం, పోషబోయిన మల్లేశం, కూనురు కృష్ణగౌడ్, జెల్లా వెంకటేశం, రామిని రమేశ్, గుత్తా నర్సిరెడ్డి, సుధాకర్, లింగం, వనం భిక్షపతి, ప్రసాద్, భిక్షంరెడ్డి, చినపాక రమేశ్ పాల్గొన్నారు.



అడ్డగూడూరులో...



మానాయికుంటలో కోలాటం వేస్తున్న మహిళలు



మోత్కూరు శ్రీరామలింగేశ్వరస్వామి ఆలయంలో...

అయ్యప్పమాలధారులకు అన్నదానం

చౌటుప్పల్, నమస్తేతెలంగాణ : శ్రీ అయ్యప్పస్వామి ఆలయంలోని అయ్యప్పమాలధారులకు సర్పంచ్ బొంగు లావణ్య సోమవారం అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు బొబ్బిళ్ల మురళి, దేవరపల్లి గోవర్ధన్‌రెడ్డి, కాంశెట్టి భాస్కర్, బొడ్డు ఉపేంద్ర, మునుకుంట్ల పద్మావతి, ఊడుగు జ్యోతి రమేశ్‌గౌడ్, బడుగు గౌరీశ్వరి పాల్గొన్నారు.

అయ్యప్పదేవాలయంలోని 45 రోజులు నిష్టగా మాలధరించిన అయ్యప్పమాలధారులు సోమవారం శబరికి బయలు దేరారు. ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన అయ్యప్పమాలధారులు ఇరుముడి కట్టుకొని శబరికి వెళ్లారు. శబరికి వెళ్లిన వారిలో బొబ్బిళ్ల మురళి, దేవరపల్లి గోవర్ధన్‌రెడ్డి, కాంశెట్టి భాస్కర్ ఉన్నారు .

మోత్కూరు: టీఆర్ఎస్ మైనార్టీ సెల్ మండల కమిటీ ఆధ్వర్యంలో ముస్లింలు అయ్యప్పస్వాములకు అన్నదానం చేశారు. సోమవారం మండల కేంద్రంలోని శ్రీ రామలింగేశ్వరస్వామి ఆలయంలో అయ్యప్పస్వాములు పడి పూజ నిర్వహించారు. మైనార్టీ సెల్ మండల గౌరవాధ్యక్షుడు ఎండీ మజీద్ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ నాయకత్వంలోని ప్రభుత్వం అన్ని వర్గాలని, కులమతాలకతీతంగా ప్రోత్సహిస్తోందన్నారు. ప్రజలందరూ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు. కార్యక్రమంలో మండల మైనార్టీ సెల్ మండలాధ్యక్షుడు ఎండీ యూసుఫ్, ఉపాధ్యక్షుడు ఎండీ మహబూబ్‌అలీ, పట్టణ అధ్యక్షుడు ఎండీ దస్తగిరి, ముస్లిం సోదరులు ఎండీ అమీర్ అలీ, ఎంపీటీసీ జంగ శ్రీను, మహిళా విభాగం పోల్నేనేని ఆనందమ్మ, నాయకులు స్వామిరాయుడు, అయ్యప్ప స్వాములు జంగనర్సయ్య, అన్నందాసు రామలింగం, ఎడ్ల పాండు పాల్గొన్నారు.



అయ్యప్పమాలధారులకు
అన్నదానం చేస్తున్న సర్పంచ్ బొంగు లావణ్య



శబరికి బయలుదేరుతున్న అయ్యప్పమాలధారులు



మోత్కూరు : అన్నదానం చేస్తున్న మైనార్టీసెల్ గౌరవ
అధ్యక్షుడు మజీద్, ఉపాధ్యక్షుడు మహబూబ్‌అలీ



అయ్యప్పస్వాముల
పూజ సామగ్రిని తీసుకెళ్తున్న ముస్లింలు

మనస్తాపంతో
వివాహిత ఆత్మహత్య

కుడకుడరోడ్డు : భర్త దూరంగా ఉంటున్నాడని మనస్తాపం చెంది గన్నేరు పప్పు తిని వివాహిత ఆత్మహత్య చేసుకున్న సంఘటన సూర్యాపేట జిల్లాకేంద్రంలోని తాళ్లగడ్డలో సోమవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. తాళ్లగడ్డకు చెందిన ఆకుల అనూష(20) టీటీసీ చివరి సంవత్సరం చదువుతుంది. గత 9నెలల క్రితం తన దగ్గరి బంధువైన ఆకుల రమేష్‌తో వివాహం జరిగింది. మొదటి నుంచే రమేష్ ఉద్యోగరీత్యా జమ్ము కాశ్మీర్‌లో జవాన్‌గా పని చేస్తున్నాడు. భర్త దూరంగా ఉంటున్నాడని మనస్తాపం చెందిన అనూష సోమవారం గన్నేరుపప్పు తిని ఆత్మహత్య చేసుకుంది. గమనించిన కుటుంబసభ్యులు దవాఖానకు తరలించేలోపు మృతి చెందింది. మృతదేహాన్ని ఇంటికి చేర్చి జమ్ము కాశ్మీర్‌లో ఉన్న భర్తకు సమాచారం అందించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మృతురాలి తండ్రి పుల్లయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ క్రాంతికుమార్ తెలిపారు.

గ్రహ గమనాలు

గొల్లపెల్లి సంతోష్ కుమార్ శర్మ

మేషం : స్నేహితులు, బంధువులను కలుసుకుంటారు. కొత్త స్నేహాలు పరిచయాలు ఏర్పడతాయి. ఖర్చులు ఎక్కువగా ఉంటాయి. ఆధ్యాత్మిక క్షేత్ర సందర్శన కానీ, ప్రయాణం కానీ చేస్తారు. విదేశీ ప్రయాణంకు సంబంధించిన ఒక ముఖ్య సమాచారం తెలుస్తుంది. పనులు పూర్తిచేయగలుగుతారు. చర్చలు సఫలం అవుతాయి.

వృషభం : వాయిదా పడుతున్న పనులు పూర్తి చేయటానికి అనుకూల సమయం. పై అధికారులను కలవటానికి అలాగే ముఖ్యమైన ఒప్పందాలకు కూడా అనుకూలించే దినం. అనుకోని బహుమతులు కానీ, ప్రశంసలు కాని పొందుతారు. మిత్రులు, బంధువుల సహాయం అందుకుంటారు. అనుకోని వ్యక్తులను కలుసుకుంటారు.

మిథునం : రోజువారీ పనులనుంచి విశ్రాంతి కోరుకుంటారు. ఆధ్యాత్మిక విషయాలపై ఆసక్తి ఎక్కువగా చూపుతారు. గురువులను లేదా ఆధ్యాత్మిక వేత్తలను కలుస్తారు. ప్రయాణంలో అడ్డంకుల కారణంగా విసుగుకు లోనవుతారు. ఇంట్లోకి కొత్తవస్తువులు కొనటం కానీ, సర్దటం కానీ చేస్తారు. ఆర్థికంగా సామాన్యంగా ఉంటుంది. పరిక్షలు రాస్తున్నవారు విజయం సాధిస్తారు.

కర్కాటకం : మానసికంగా కొంత ఆందోళనతో ఉంటారు. ఒక సంఘటన కారణంగా మీ మనసు చెదురుతుంది. ఆర్థిక నష్టం, కోపం, అనారోగ్యం, కలహాలు, ఆందోళన మొదలెన భయం ఈ రోజు సూచించబడ్డాయి. మీ ఆవేశాన్ని, కోపాన్ని అదుపులో ఉంచుకోవటం మంచిది. శివున్ని పూజించండి.

సింహం : ఇతరులతో సంబంధ, బాంధవ్యాలు పెంచుకోవటానికి, ఒప్పందాలను, అంగీకారాలను కుదుర్చుకోవటానికి అనుకూల దినం. మీ జీవిత భాగస్వామితో కలిసి ప్రయాణం చేస్తారు. మీ ప్రేమను, ఆప్యాయతను వ్యక్తం చేయటానికి అనువైన దినం. పిల్లల ఆరోగ్యం, విద్యా విషయంగా కొంత ఆందోళన చెందుతారు.

కన్య : వివాదాలు ముఖ్యంగా భూమి సం బంధ వివాదాలు పరిష్కరించుకోవటానికి అనుకూల దినం. మీ మాట నెగ్గుతుంది. అనుకూల ఫలితం పొందుతారు. ఆర్థిక లాభాలుంటాయి. జీవిత భాగస్వామి అనారోగ్యం కొంత ఆందోళనకు కారణమవుతుంది. గృహ, వాహన సంబంధ కొనుగోళ్లు చేస్తారు. వాయిదా పనులు పూర్తవుతాయి.

తుల : మీ పిల్లలతో ఆనందంగా గడుపుతారు. వారికి సంబంధించిన పనులు పూర్తి చేయగలుగుతారు. అలాగే మీ ప్రేమను మీరు ప్రేమించిన వ్యక్తికి చెప్పటానికి అనుకూల దినం. మానసికంగా ఉత్సాహంగా ఉన్నప్పటికీ, తెలియని చిన్న ఆందోళన మనసులో ఉంటుంది. ప్రయాణాల్లో జాగ్రత్త అవసరం.

వృశ్చికం : ఈ రోజు ఇంట్లో ప్రశాంతంగా ఉండటానికి ఇష్టపడతారు. సెలవైనప్పటికీబయటకెళ్లటంకంటే ఇంట్లో కుటుంబ సభ్యులతో గడపాలని కోరుకుంటారు. గృహసంబంధ వ్యవహారాలకు అనుకూల దినం. ఆర్థికంగా అనుకూలంగా ఉంటుంది. బంధువులను కలుసుకుంటారు. రావలసిన డబ్బు చేతికందుతుంది.

ధనుస్సు : చేపట్టిన పనులు విజయవంతంగా పూర్తి చేస్తారు. షాపింగ్ చేయటం కాని, మిత్రులను కలవటం కానీ చేస్తారు అలాగే వాహన కొనుగోలు కానీ, రిపేర్ చేయించటం కానీ చేస్తారు. భావోద్వేగాలను అదుపులో ఉంచుకోవటం మంచిది. అత్యుత్సాహం కారణంగా అనుకోని గొడవల్లో ఇరుక్కునే అవకాశముంటుంది.

మకరం : ఆర్థికంగా సామాన్యంగా ఉంటుంది. పాతబాకీలువసూలయినప్పటికీ, అందుకు తగిన ఖర్చుపైన పడటంతో వచ్చిన డబ్బు వచ్చినట్టే పోతుంది. పెట్టుబడులకు, వ్యాపార లావాదేవీలకు అనువైన రోజు కాదు. ఇంటికి ఏదైనా వస్తువు కొనుగోలు చేస్తారు. బంధువుల కారణంగా డబ్బు ఖర్చయ్యే అవకాశముంటుంది.

కుంభం : రుచికరమైన ఆహారం లభిస్తుంది. మిత్రులు, బంధువులతో కలిసి ఏదైనా శుభకార్యంలో పాల్గొంటారు. అనుకున్న పనులు ఎటువంటి ఆటంకం లేకుండా పూర్తి చేయగలుగుతారు. ఆర్థికంగా అనుకూలిస్తుంది. అనుకోని ధనలాభం కలుగుతుంది. కుటుంబ సభ్యుల సహాయసహకారాలు అందుకుంటారు.

మీనం : కొంత బద్ధకంగా గడుపుతారు. ఏ పని చేయటానికి ముందుకురారు. కుటుంబ సభ్యుల కోపానికి గురవుతారు. ప్రయాణంలో జాగ్రత్త అవసరం. మిత్రులతో కానీ, దగ్గరి బంధువులతో కాని వివాదం జరగటం లేదా వారు మిమ్మల్ని అపార్థం చేసుకోవటం జరగవచ్చు. భూ సంబంధ వ్యవహారాలకు అనుకూల దినం కాదు.

సలహాలు సూచనల కోసం.. onlinejyotish.comని చూడండి

యువతకు స్ఫూర్తి ఆరుట్ల కమలాదేవి జీవితం

ఆలేరు రూరల్: తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు ఆరుట్ల కమలాదేవి జీవితం నేటి యువతకు ఆదర్శప్రాయమని సీపీఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు అన్నారు. మండలంలోని కొలనుపాకలో సోమవారం ఆరుట్ల కమలాదేవి వర్ధంతి సభలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాట యోధురాలిగా, కమ్యూనిస్టు నేతగా మహిళల ప్రజల హక్కుల కోసం ఉద్యమించిన గొప్ప నాయకురాలు కమలాదేవి అని కొనియాడారు. కార్యక్రమంలో నాయకులు వెంకటేశ్, సత్తయ్య, సోములు తదితరులు పాల్గొన్నారు.



రాజాపేట: రఘునాథపురంలో ఆరుట్ల దంపతుల చిత్రపటానికి నివాళులర్పిస్తున్న సర్పంచ్ నరేందర్

ఆరుట్ల దంపతుల సేవలు చిరస్మరణీయం...

రాజాపేట: ప్రజల కోసం ఆరుట్ల దంపతులు చేసిన పోరాటాలు చిరస్మరణీయమని సర్పంచ్‌లు ఊట్కూరి భాగ్యలక్ష్మిఆశోక్‌గౌడ్, రామిండ్ల నరేందర్ అన్నారు. మండల కేంద్రంతో పాటు రఘునాథపురంలో సోమవారం ఆరుట్ల కమాలదేవి వర్ధంతి సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూల మాలలువేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఆరుట్ల ఫౌండేషన్ చైర్మన్ ఆరుట్ల సుశీలాదేవి, ట్రైనర్ మహాలక్ష్మి, మానస, శ్రీలత, మౌనిక, కల్పన, నర్సమ్మ, భాను, రూప, లావణ్య, భవాని, లావణ్య తదితరులు పాల్గొన్నారు.



ఆలేరు: ఆరుట్ల కమాలాదేవి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న సీపీఐ నాయకులు

వివాహేతర సంబంధానికి అడ్డొస్తున్నాడని...

- ప్రియుడితో కలిసి భర్తను హత్య చేసిన భార్య
- నిందితుల రిమాండ్

కొండమల్లేపల్లి : వివాహేతర సంబంధానికి అడ్డొస్తున్నాడని ప్రియుడితో కలిసి భర్తను హత్య చేసిన భార్యను, ప్రియుడిని పోలీసులు సోమవారం అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సీఐ శివరాంరెడ్డి వివరాలను వెల్లడించారు. మండల పరిధిలోని చెన్నారం గ్రామ పంచాయతీ ఏపూర్‌తండాలో గత నెల 28న రమావత్ సోమా(33) భార్య భారతి చేతిలో హత్యకు గురయ్యాడు. కాగా సోమా బంధువులు పోలీసులకు ఫిర్యాదు చేయగా ఆమెను అదుపులోకి తీసుకొని విచారణ జరిపారు. భర్త, కుమారుడితో తండాలో నివసిస్తున్న భారతి అదే తండాకు చెందిన వరుసకు బావ అయ్యే రమావత్ శివతో వివాహేతర సంబంధం పెట్టుకుంది. ఈ విషయాన్ని పసిగట్టిన భర్త సోమా ఆమెను పలుమార్లు మందలించాడు. దీంతో తన వివాహేతర సంబంధానికి అడ్డుగా ఉన్నాడని భర్తను హత్యమార్చాలని పన్నాగం పన్నింది. గత నెల 28 రాత్రి 8 గంటల ప్రాంతంలో మద్యం సేవించిన సోమా భార్య భారతి, కుమారుడు మహేష్‌తో గొడవపడి నిద్రపోయాడు. ఇదే అదునుగా భావించిన భారతి ప్రియుడు శివకు ఫోన్ చేసి బహిర్భూమికని వెళ్లి భర్త సోమాను చంపడానికి ప్లాన్ సిద్ధం చేసుకున్నారు. అనంతరం అర్ధరాత్రి 1 గంట సమయంలో భారతి వద్దకు వచ్చిన శివ మంచంపై నిద్రిస్తున్న సోమాను గట్టిగా గొంతును నులమగా భారతి ముఖంపై బొంతను వేసి అణచివేసింది. దీంతో ఊపిరాడక సోమా చనిపోయాడు. అనంతరం సోమా నిద్రలోనే చనిపోయినట్లు నమ్మించే ప్రయత్నం చేసింది. బంధువులకు అనుమానం వచ్చి పోలీసులకు ఫిర్యాదు చేయడంతో అదుపులోకి తీసుకొని విచారించగా భారతి నేరం అంగీకరించింది. పోలీసులు భారతి, శివను అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపిస్తున్నట్లు సీఐ తెలిపారు. కేసును చేధించిన ఐడీ పార్టీ సిబ్బంది హేమునాయక్, ప్రభాకర్, రవీందర్, నరేష్, సైదులును సీఐ అభినందించారు. కార్యక్రమంలో కొండమల్లేపల్లి, గుడిపల్లి ఎస్‌ఐలు శంకర్‌రెడ్డి, శ్రీనివాస్, ఏఎస్ఐ హన్మంతరావు, పీసీలు శ్రీనివాస్, మల్లికార్జున్‌రావు పాల్గొన్నారు.

ఘన స్వాగతం

- వైభవంగా నూతన సంవత్సర వేడుకలు
- ఇండ్ల ఎదుట ముగ్గులు, కేక్ కటింగ్
- భక్తులతో కిక్కిరిసిన దేవాలయాలు
- యువకుల కోలాహలం
- ప్రజలకు శుభాకాంక్షలు తెలిపిన ప్రజాప్రతినిధులు, నాయకులు


భువనగిరిఅర్బన్ : మున్సిపల్ కార్యాలయంలో కేక్ కట్ చేస్తున్న సుర్వి లావణ్య

భువనగిరి టౌన్ : నూతన సంవత్సరాన్ని పట్టణ ప్రజలు సోమవారం ఘనంగా జరుపుకున్నారు. ఆదివారం రాత్రి 12 గంటలు దాటిన మరు క్షణంలోనే యువకులు నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ బాణాసంచా పేల్చ డంతో పాటు కేక్‌లు కట్ చేసి కేరింతలు వేశారు. ఉదయమే సమీపంలోని దేవాలయాలు వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. దీంతో దేవాలయాలన్నీ భక్తులతో కిటకిటలాడాయి. స్థానిక పచ్చలకట్ట సోమేశ్వరాలయానికి భక్తులు పోటెత్తారు. దీంతో క్యూలైన్ చాతాడును తలపించింది. భువనగిరి వ్యవ సాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పంతులు నాయక్ పచ్చల కట్ట సోమేశ్వరస్వామిడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. మధ్యాహ్నం ఆలయంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అదేవిధంగా నల్లగొండ చౌరస్తాలోని వీర బ్రహ్మేంద్రస్వామి దేవాలయం, ఖిల్లా పరిధిలోని శ్రీ సీతా రామాంజనేయస్వామి దేవాలయం, సాయిబాబా దేవా లయం భక్తుల రాకతో కిటకిటలాడాయి. ఆయా కార్యక్ర మాల్లో పచ్చలకట్ట సోమేశ్వరాలయ కమిటీ చైర్మన్ ఇరుకుల్ల రామకృష్ణ, సభ్యులు పాలకుర్తి వేణుమాధవ్, గౌలికార్ కిషన్, కంచనపల్లి సుజాత నర్సింగరావు పాల్గొన్నారు.

కేక్ కట్ చేసిన ఎమ్మెల్యే పైళ్ల..

పట్టణంలోని రహదారి బంగ్లాలో ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి ఎమ్మెల్సీ ఎలిమినేటి కృష్ణారెడ్డితో కలిసి కేక్ కట్ చేశారు. అనంతరం టీఆర్ఎస్ ఆధ్వర్యంలో రూపొందించిన క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ డాక్టర్ జడల అమరేందర్‌గౌడ్, మున్సిపల్ చైర్‌పర్సన్ సుర్వి లావణ్య శ్రీనివాస్‌గౌడ్, రాష్ట్ర నాయకులు చందుపట్ల వెంకటేశ్వర్‌రావు, శెట్టి బాలయ్య యాదవ్, నాగారం అంజయ్య, జిల్లా మహిళా విభాగం నాయకురాలు సిద్దుల పద్మ, పీఏసీఎస్ చైర్మన్ ఎడ్ల సత్తిరెడ్డి, జిల్లా నాయకులు అతికం లక్ష్మీనారాయణ, జనగాం పాండు, అబ్బగాని వెంకటేష్, కొల్పుల అమరేందర్, పెంట నర్సింహ, సుర్వి శ్రీనివాస్, మందుల వెంకటయ్య, కౌన్సి లర్ పొలిశెట్టి అనిల్‌కుమార్, ఎ.వి.కిరణ్‌కుమార్, నాయ కులు ఎండీ.అఫ్జల్, గఫార్, అజీమ్, మల్లికార్జున్, సందీప్, ఆకుల జయమ్మ, రత్నపురం పద్మ, కంచనపల్లి నర్సింగ్ రావు, మోహన్‌రెడ్డి, ఖాజీమ్, రమేష్, నితిన్, జంగయ్య, నర్సింహారెడ్డి, కిష్టయ్య, నరేందర్‌రెడ్డి, వీరేశం పాల్గొన్నారు.

బచ్‌పన్ పాఠశాలలో..

పట్టణంలోని బచ్‌పన్ పాఠశాలలో నూతన సంవత్సర వేడు కల సందర్భంగా కరస్పాండెంట్ దిడ్డిబాలాజీ కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్‌ను కలిసిన నార్మాక్స్ చైర్మన్

నార్మాక్స్ చైర్మన్ గుత్తా జితేందర్‌రెడ్డి సోమవారం హైదరా బాద్‌లోని ప్రగతిభవన్‌లో ముఖ్యమంత్రి కేసీఆర్‌ను కలి శారు. ఈ సందర్భంగా వారికి పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. సీఎంను కలి సిన వారిలో ఎంపీ గుత్తా సుఖేందర్‌రెడ్డి, ఎమ్మెల్యేలు భాస్క ర్‌రావు, రవీందర్‌నాయక్, నార్మాక్స్ కార్మిక నాయకుడు ఉప్పల వెంకట్‌రెడ్డి తదితరులున్నారు. అదేవిధంగా పట్టణా నికి చెందిన 19వ వార్డు అధ్యక్షుడు వల్లపు ప్రవీణ్‌కుమార్ యాదవ్ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

డీసీపీ రామచంద్రారెడ్డికి సన్మానం..

భువనగిరిఅర్బన్: మై ఫ్రెండ్ అసోసియేషన్ అధ్యక్షుడు చల్ల గురుగుల రఘుబాబు ఆధ్వర్యంలో సోమవారం డీసీపీ రామచంద్రారెడ్డిని ఆయన కార్యాలయంలో కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పుష్ప గుచ్ఛం అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఆయన వెంట మై ఫ్రెండ్ అసోసియేషన్ సభ్యులు మహ్మ దీప్తి, అహ్మద్, పొత్నాక్ భాస్కర్, ఉడుత కార్తిక ఉన్నారు.

మున్సిపల్ కార్యాలయంలో..

పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో నూతన సంవ త్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ సుర్వి లావణ్య అధికారులు, సిబ్బం దితో కలిసి కేక్ కట్ చేశారు. అనంతరం నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా తెలంగాణ ప్రైవేట్ ఉద్యోగుల సంఘం జిల్లా మహిళా అధ్యక్షురాలు జయమ్మ పట్టణ మున్సిపల్ శానిటేషన్‌లో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులతో కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపారు.

కాంగ్రెస్ పట్టణ సీనియర్ నాయకులు మహ్మద్ గులాం సంధాని ఇంట్లో జరిగిన వేడుకలకు ఎమ్మెల్సీ కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి హాజరై కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో నాయకులు తంగళ్లపల్లి రవికుమార్, నజీర్, తాయార్, వాజిద్, సల్లావుద్దీన్, గౌస్‌పాషా, పిట్టల బాల్‌రాజ్, గంగ దేవి బాలరాజు, కిట్టు ఉదయ్‌రెడ్డి, పోకల యాదగిరి, సుర్వి వేణుగౌడ్, సయ్యద్ ముల్తానిషా, జానీ పాల్గొన్నారు.

పలు గ్రామాల్లో ..

వలిగొండ: మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో ఆది వారం రాత్రి 12 గంటల తర్వాత ప్రజలు నూతన సంవ త్సర వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సంద ర్భంగా పటాకులు పేల్చి కేక్‌కట్ చేసి కేరింతలు కొట్టారు. వలిగొండలో జరిగిన వేడుకల్లో ఎస్సై ఎండీ.ఇద్రిస్‌అలీ, సర్పంచ్ పబ్బు ఉపేందర్‌బోస్, బీసీ సంఘం పట్టణ అధ్య క్షుడు సాయిని యాదగిరి, టీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు ఐటి పాముల ప్రభాకర్, యువజన సంఘాల నాయకులు, వివిధ పార్టీల నాయకులు పాల్గొని నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు.మండలంలోని దేవాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. మత్స్యగిరి లక్ష్మీనరసింహ స్వామి, సుంకిశాలలోని వేంకటేశ్వరస్వామి, వలిగొండలో త్రిశక్తి ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ కమిటీ చైర్మన్ తుమ్మల వెంకట్‌రెడ్డి, ఈవో గుత్తా మనోహ ర్‌రెడ్డి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకున్నారు.

పీఆర్‌సీ ఫంక్షన్‌లో ..

బీబీనగర్ : మండల కేంద్రంలో పీఆర్‌సీ ఫంక్షన్‌హాల్‌లో కాంగ్రెస్ ఆధ్వర్యంలో జరిగిన నూతన సంవత్సర వేడుక లకు ఎమ్మెల్సీ కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి హాజరై కేక్ కట్ చేశారు. అదేవిధంగా మండలంలోని ఆయా కార్యక్రమాల్లో జరిగిన వేడుకల్లో ఎంపీపీ గోళి ప్రణీతాపింగళ్‌రెడ్డి, టీఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు గోళి పింగళ్‌రెడ్డి, బొక్క జైపాల్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు రామాంజనేయులుగౌడ్, శ్యాంగౌడ్, బస్వయ్య తదితరులు పాల్గొన్నారు.

మంత్రి, ఎంపీకి నరేందర్‌రెడ్డి శుభాకాంక్షలు..

నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకుని మంత్రి జగదీశ్‌రెడ్డి, ఎంపీ డాక్టర్ బూర నర్సయ్యగౌడ్‌కు టీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు గాదె నరేందర్‌రెడ్డి వేర్వేరుగా వారి సచివా లయాల్లో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారికి పుష్పగుచ్ఛం స్వీట్లు తినిపించారు. కార్యక్రమంలో సర్పంచ్ గాదె కవిత, నాయకులు ఇంద్రారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, కాటంగౌడ్, లింగం పాల్గొన్నారు.

ఎంపీ, ఎమ్మెల్యేలకు నేతల శుభాకాంక్షలు ..

భూదాన్‌పోచంపల్లి : భువనగిరి ఎంపీ బూర నర్సయ్యగౌడ్, ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డికి భూదాన్‌పోచంపల్లి మండలానికి చెందిన టీఆర్ఎస్ నాయకులు నూతన సంవత్సర శుభా కాంక్షలు తెలిపారు. ఈ మేరకు హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో సోమవారం కలిశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కోట మల్లారెడ్డి, రైతు సమన్వయ సమితి మండల కన్వీనర్ రావుల శేఖర్‌రెడ్డి, దంతూరు గ్రామ సర్పంచ్ బత్తుల శ్రీశైలంగౌడ్, పాక వెంకటేశం, పాక జంగయ్య పాల్గొన్నారు. అదేవిధంగా మాజీ ఎమ్మెల్యే, టీఆ ర్ఎస్ నాయకురాలు ఎలిమినేటి ఉమామాధవరెడ్డికి నాయ కులు నోముల మాధవరెడ్డి, గుణిగంటి మల్లేశంగౌడ్, ముత్యాల మహిపాల్‌రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు.

మండల పరిధి దేశ్‌ముఖిలోని సాయి బృందావనంలో సాయినాథుడి దర్శనానికి భక్తులు క్యూ కట్టారు. విశ్వశాంతి సాయి సేవా ప్రచార్ అండ్ చారిటబుల్ ట్రస్టు వ్యవస్థాప కుడు ఘంటా నారాయణస్వామి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజాకార్యక్రమాలు నిర్వహించారు. స్వచ్ఛ భారత్ స్టేట్ డైరెక్టర్ రామ్మోహన్ తదితరులు స్వామివారిని దర్శించుకు న్నారు.


భువనగిరిఅర్బన్ : కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్సీ రాజగోపాల్‌రెడ్డి


భూదాన్‌పోచంపల్లి : సాయిబృందావనంలో కిక్కిరిసిన భక్తులు


వలిగొండ: వేడుకల్లో పాల్గొన్న ఎస్సై ఇద్రిస్‌అలీ, తదితరులు


వలిగొండ :మత్స్యగిరిగుట్ట ఆలయంలో బారులు తీరిన జనం


భువనగిరి టౌన్ : పచ్చలకట్ట సోమేశ్వరాలయంలో..


భువనగిరి టౌన్ : బచ్‌పన్ పాఠశాలలో నూతన సంవత్సర వేడుకలు


భువనగిరిఅర్బన్ : డీసీపీ రామచంద్రారెడిని సన్మానిస్తున్న నాయకులు



చర్మసౌందర్యానికి..
'పది' దివ్య ఔషధాలు

- మనిషి ఆరోగ్యానికి ఆయుర్వేదిక వైద్యం
- క్యాప్సికంతో కీళ్ల నొప్పులకు చెక్
- వాములో ఔషధ గుణాలెన్నో
- షుగర్ వ్యాధికి కరివేపాకులు
- కాకరలో బీటా కెరోటిన్ విటమిన్-1
- జ్ఞాపకశక్తిని పెంచే ఉసిరికాయలు
- నల్లబారిన చర్మానికి పసుపు, మిరియాలు
- చర్మ సౌందర్యానికి గోరింటాకు ఆకులు
- జీరాతో అజీర్ణం మటుమాయం



భువనగిరిటౌన్: ఆరోగ్యమే మహాభాగ్యం అన్నారు పెద్దలు.. మనం నిత్యం అహార విషయంలో నిబంధనలు పాటిస్తే రోగాలు దరిచేరవు. రోజురోజుకు పెరుగుతున్న కాలుష్యం వల్ల వచ్చే రోగాలను అదుపు చేసేందుకు ఔషధ గుణాలున్న ఆయుర్వేదిక్ పదార్థాలనే తినాలి. పర్యావరణ పరిరక్షణ కోసం తెలంగాణ సర్కార్ ఎన్నో కార్యక్రమాలను చేపడుతుంది. కాలుష్య నియంత్రణకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నా పూర్తి స్థాయిలో నియంత్రణ జరగడం లేదు. కాలుష్యం మూలంగా మనుషులు రకరకాల రోగాలకు గుర్రై దవాఖానల చుట్టూ తిరిగి ఖర్చు చేయాల్సి వస్తున్నది. రోగాలు నయం కాకపోవడంతో చేసేదేమిలేక ఆయుర్వేదిక్ మందుల వైపు రోగులు దృష్టిని సారిస్తున్నారు. ఈ మధ్య కాలంలో ప్రభుత్వం కూడా ఆయుర్వేదిక్ మందులను మార్కెట్‌లోకి తీసుకొచ్చింది. ఆయుర్వేదిక్ ప్రభుత్వ దవాఖానల్లో మందులను సమకూరుస్తున్నది. సేంద్రియ ఎరువులతో పంటలు పండిస్తే నాణ్యమైన ఆహారాన్ని తీసుకోవచ్చని వ్యవసాయ శాఖ అధికారులు ప్రచారం చేస్తున్నారు. మనకు నిత్యం అందుబాటులో ఉండే కొన్ని పదార్థాలలో ఆయుర్వేదిక్ ఔషదాలు ఎక్కువగా ఉంటాయని వాటిలో 10 రకాల పదార్థాలతో ఆరోగ్యవంతమైన జీవితాన్ని పొందడమే కాకుండా చర్మ సౌందర్యంతో పాటు కీళ్ల నొప్పులు నడుం నొప్పి, కడుపునొప్పి తదితర రోగాలు మటుమాయం అవుతాయని వైద్యులు సూచిస్తున్నారు. ఈ 10 రకాల ఔషద గుణాలున్న పదార్థాలపై 'నమస్తే తెలంగాణ' అదిస్తున్న ప్రత్యేక కథనం...

షుగర్ వ్యాధికి కరివేపాకు...



ప్రతిరోజు పచ్చివి 8-10 కరివేపాకులను ఉదయం సాయంత్రం వేళల్లో తినాలి. ఈ రకంగా మూడు నెలల పాటు ప్రతిరోజు రెండు పూటలా ఆకులను నమిలితే షుగర్ వ్యాధిని నియంత్రించ వచ్చు. దీనివల్ల అధిక బరువు ఉన్నవారు తగ్గించుకోవచ్చు.

కాకర చేదుగా ఉందని నిర్లక్ష్యం చేయొద్దు...



చేదుగా ఉండే కాకర కాయలో ఎన్నో ఔషద గుణాలుంటాయి. కాకరకాయలో బీటా కెరొటిన్ శరీరానికి విటమిన్-'ఎ' అందిస్తుంది. ఇందులోని కాల్షియం ఎముకలు, దంతాలకు బలాన్ని చేకూరుస్తుంది. ఇందులో ఉండే చారంటిన్ అనే దాతువులు రక్తంలోని చక్కెర శాతాన్ని తగ్గిస్తుంది. కాకర గింజలు వ్యాధి నిరోధక శక్తిని పెంచుతాయి.

జ్ఞాపక శక్తిని పెంచే ఉసిరి...



ఎన్నో ఔషధ గుణాలు దాగున్న ఉసిరి కాయతో అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి. యాపిల్, దానిమ్మలతో పోలిస్తే దీనిలో 27 రేట్లకు పైగా ఎక్కువ పోషకాలు ఉంటాయి. వీటిని ఆహారంలో తరుచూ చేర్చుకోవడం వల్ల మెదడుకు సరిపడా జ్ఞాపకశక్తి, రక్త ప్రసరణ పెరుగుతుంది.

వాముతో ఆరోగ్య ప్రయోజనాలు...



మనం నిత్యం వాడే వాము(ఓమ)లో ఎన్నో ఔషధ గుణాలు దాగున్నాయని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. వాము జీర్ణ క్రియను మెరుగుపరుస్తుంది. కడుపునొప్పి, దగ్గును తగ్గిస్తుంది. వాంతులు వికారానికి పనిచేస్తుంది. ఇన్‌ఫెక్షన్ల నుంచి కూడా రక్షణ కల్పిస్తుంది.

కిస్‌మిస్‌లతో ఆరోగ్యం...

కిస్‌మిస్ పండ్లను తరుచుగా తినడం వల్ల శరీరంలోని పులుపును స్వీకరించే శక్తిగల ఆమ్లాలను సమానం చేసి జ్వరం రానీయకుండా చేస్తుంది. ప్రతిరోజు 200 మిల్లీ గ్రాములను పాలతో 50 గ్రాముల కిస్‌మిస్ పండ్లు తినడం వల్ల నరాల నిస్సత్తువ, రక్తపోటు, దీర్ఘకాల వ్యాధులు కూడా నయమవుతాయి.



పసుపు, మిరియాల పొడి...



ప్రతిరోజు పాలను వేడిచేసి అందులో చిటికెడు పసుపు, మిరియాల పొడి కలిపి తాగితే దగ్గు తగ్గుతుంది. మెత్తటి పసుపులో ఉప్పును బాగా కలిపిదానిని టూత్‌పౌడర్‌గా వాడితే దంతాల నొప్పితో పాటు నోటిలోని దుర్వాసన, పుప్పిపళ్లు నివారిచబడుతాయి.

ఉసిరికాయ, గోరింటాకు..



ఉసిరి కాయ పొడి, గోరింటాకులు కలిపి వెంట్రుకలకు రాయడం వల్ల తెల్లజుట్టును రాకుండా చేస్తుంది. ప్రతి రోజు తలస్నానానికి ముందు జుట్టుకు పేస్టుగా తయారుచేసి రాయడం వల్ల కూడా చుండ్రు తగ్గిపోతుంది.

మలినాలను తొలగించే జీలకర్ర...



శరీరంలోని మలినాలన్నింటిని జీలకర్ర తొలిగిస్తుంది. ఐరన్ విటమిన్-'సి' ఉన్న జీరా రోగనిరోధకతను పెంచుతుంది. ఒకపూట జీలకర్రను నీటిలో నానబెట్టి తాగితే కాలేయ, గ్యాస్ సమస్యలు తగ్గుతాయి. దీనివల్ల మంచి నిద్రతో బాటు బరువును తగ్గించడానికి దోహదపడుతుంది.

వేడినీళ్ల లో కలిపి నిమ్మరసం తాగాలి...



ప్రతిరోజు నిద్రలేవగానే వేడి నీళ్లలో నిమ్మరసం కలుపుకొని తాగితే రోజంతా మనుషులు ఉల్లాసంగా ఉంటారు. కడుపు ఉబ్బరం సమస్యను కూడా తొలిగిస్తుంది.

పడిగడుపున గ్లాసు వేడినీళ్లు...



ఉదయం నిద్ర లేవడంతోనే ఓ గ్లాసు వేడినీళ్లను తాగాలి. దీంతో రక్త ప్రసరణ మెరుగుపడడంతో పాటు శరీరంలో ఉన్న మలినాలన్నీ బయటకు వెల్లిపోతాయి. జీర్ణసంబంధ వ్యాధులు కూడా తొలుగుతాయి. ఇలాచేస్తే కొవ్వుకరిగి బరువును కూడా తగ్గిస్తుంది. శరీరంలోని అవయావాలన్నీ సక్రమంగా పని చేయడంతో పాటు శ్వాసకోశ సమస్యలు కూడా దూరమవుతాయి.





శ్రీకృష్ణుడి అలంకార సేవను ప్రారంభిస్తున్న ఆలయ ఈవో గీత

- అధ్యయనోత్సవాల్లో అలంకార సేవల వైభవం
- రాత్రి కాళీయమర్దనుడిగా ఊరేగిన శ్రీవారు
- కోలాహలంగా ప్రబంధపారాయణాలు
- స్వామివారి వైభవాన్ని వివరించిన ప్రధానార్చకుడు నల్లందీగల్ లక్ష్మీనరసింహాచార్యులు

శ్రీకృష్ణుడిగా లక్ష్మీనరసింహుడు



ఆలయ తిరువీధుల్లో భక్తుల కోలాహలం

యాదాద్రిభువనగిరి ప్రతినిధి, నమస్తేతెలంగాణ : శ్రీవారి అధ్యయనోత్సవాల్లో సోమవారం శ్రీలక్ష్మీ నరసింహస్వామి వారు ఉదయం శ్రీకృష్ణుడిగా రాత్రి కాళీయమర్ధనుడిగా భక్తులకు దర్శనమిచ్చారు. విశ్వశాంతి లోకకల్యాణార్థం నిర్వహించే ఉత్సవాల్లో దుష్ట శిక్షణ, శిష్ట రక్షణ కోసం ఆయా కాలాల్లో భక్తులను కాపాడేందుకు ఆవిర్భవించిన అవతారవిశేషాలను వివరించేందుకు నాటి అవతార అలంకార రూపాలను నృసింహుడి సన్నిధిలో భక్తులకు కనువిందు కలిగే విధంగా తిరువీధుల్లో ఊరేగిస్తున్నారు. శ్రీకృష్ణ భగవానుడు గోపికలు వెన్నముద్దలు అందించిన వారు చెప్పిన చేసేడి వాడని దీని అర్థం భగవానుడికి సమర్పణ బుద్ధితో సమర్పిస్తే భక్తుల సేవలో ఉంటాడని ప్రధానార్చకుడు నల్లందీగల్ లక్ష్మీనరసింహాచార్యులు వివరించారు.

కాళీయమర్ధనుడైన నారసింహుడు...

అధ్యయనోత్సవాల్లో సోమవారం రాత్రి శ్రీనారసింహుడు కాళీయమర్ధనునిగా భక్తులకు దర్శనం కలిగించారు. శ్రీకృష్ణతత్వంలోని కాళీయమర్ధనుడు వృత్తాంతమును వివరించి తరింపజేశారు. బృందావనమునకు అతి సమీపమున గల మడుగులో కాళీయుడను భయంకర సర్పరాజు యమున నదీలో భయభ్రాంతులకు గురి చేసే ఘట్టాలను వివరించారు. నదీలో ఉంటూ గోవులకు, గోపబాలుర ప్రాణములకు ప్రమాదము కలిగిస్తుండగా శ్రీస్వామివారిని ప్రార్థించగా కాళీయ మడుగులో దూకి భయంకరపోరాటంలో కాళీయుని గర్వము అణచివేసిన వైనాన్ని ప్రధానార్చకుడు నల్లందీగల్ లక్ష్మీనరసింహాచార్యులు వివరణ చేశారు. ఆలయ వో గీత, అనువంశికధర్మకర్త బి. నర్సింహామూర్తి, ఆలయ ఏఈవో దోర్బల భాస్కరశర్మ, చంద్రశేఖర్, రామ్మోహన్, జూశెట్టి కృష్ణ, సంద్ర మల్లేశ్, మేడి శివకుమార్, సూపరింటెంట్ గజ్వేల్ రమేశ్‌బాబు తదితరులు ఏర్పాట్లు పర్యవేక్షించారు.

పోచంపల్లి టై అండ్ డై

అసోసియేషన్ కృషి అమోఘం



సభ్యులకు సభ్యత్వ కార్డులు అందజేస్తున్న హిమజకుమార్

భూదాన్‌పోచంపల్లి : చేనేత రంగం పరిరక్షణకు పోచంపల్లి టై అండ్ డై సిల్క్ చీరల ఉత్పత్తిదారుల సంఘం కృషి అమోఘమని వీవర్స్ సర్వీసింగ్ సెంటర్ రాష్ట్ర అడిషనల్ డైరెక్టర్ హిమజకుమార్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో నిర్వహించిన పోచంపల్లి టై అండ్ డై సిల్క్ చీరల ఉత్పత్తిదారుల సంఘం 40వ వార్షికోత్సవ మహాసభకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. పోచంపల్లి ఇక్కత్ బ్రాండ్‌తో నేడు ఖండాంతర ఖ్యాతిని ఘడిస్తున్న పోచంపల్లి చేనేత వస్త్రాల ఉత్పత్తికి కారణమైన ఈ సంఘం గత 40 ఏండ్లుగా నిర్విరామంగా పనిచేయడం అభినందనీయమన్నారు. సహకార సంఘాల కన్నా ఎక్కువ సంఖ్యలో కార్మికులకు పని కల్పిస్తున్న ఈ సంస్థను ప్రభుత్వం గుర్తించేలా కృషి చేస్తానన్నారు. అవసరమైతే ఈ సంస్థకు ఒక క్లస్టర్‌ను ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి విన్నవిస్తానన్నారు. పోచంపల్లిలో ఎంతో ప్రతిభావంతులైన కార్మికులు ఉన్నారన్నారు. వారి సంక్షేమానికి కృషి చేస్తామన్నారు. అనంతరం అసోసియేషన్ సభ్యులకు గుర్తింపు కార్డులు అందజేశారు. కార్యక్రమంలో సంస్థ అధ్యక్షుడు రమేశ్, చేనేత జౌళిశాఖ మాజీ అధికారి రాంగోపాల్‌రావు, చేనేత నాయకులు తడక వెంకటేశం, గర్దాసు బాలయ్య, కర్నాటి ధనుంజయ్య, బడుగు దానయ్య, భారత వాసుదేవ్, కర్నాటి పాండు, చిట్టిప్రోలు శ్రీనివాస్, బడుగు చండికేశ్వర్, భారత లవకుమార్, సంఘెం చంద్రయ్య పాల్గొన్నారు.



హాజరైన నాయకులు, వ్యాపారులు

జిల్లాను అగ్రభాగాన నిలుపుదాం

నూతన సంవత్సర వేడుకల్లో కలెక్టర్ అనితారామచంద్రన్ పిలుపు



మాట్లాడుతున్న కలెక్టర్ అనితారామచంద్రన్

యాదాద్రి భువనగిరి ప్రతినిధి, నమస్తేతెలంగాణ : ప్రజల సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంతో పనిచేస్తూ జిల్లాను అన్ని రంగాలలో ప్రథమ స్థానంలో నిలపాలని జిల్లా కలెక్టర్ అనితారామచంద్రన్ తెలిపారు. 2018 ఆంగ్ల నూతన సంవత్సర వేడుకలను కలెక్టరేట్‌లో సోమవారం జిల్లా అధికారులు, వివిధ అసోసియేషన్ల ప్రతినిధులు, కలెక్టర్ కార్యాలయ సిబ్బందితో కేక్ చేసి నూతన సంవత్సర వేడుకలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ కేవలం కొత్త జిల్లా ఏర్పడటంతోనే సరిపోదని, ప్రజలు సంతోషంతో ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ధిపొందాలన్నారు. జిల్లాలో ప్రభుత్వ ప్రాధాన్యత పథకాలైన గొర్రెల పంపిణీ పథకంతో పాటు భూరికార్డుల ప్రక్షాళన కార్యక్రమం విజయవంతమైందని తెలిపారు. వీఆర్‌ఏ స్థాయి నుంచి జేసీ స్థాయి వరకు సిబ్బంది, అధికారులు భూరికార్డుల ప్రక్షాళనలో పాల్గొని విజయవంతం చేయడం అభినందనీయమన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మిషన్ భగీరథ, కాళేశ్వరం ప్రాజెక్టు భూసేకరణ పనులు త్వరలోనే పూర్తికానున్నట్లు తెలిపారు. జట్టు లేకుండా జట్టు నాయకుడు ఒక్కడే పనిచేయలేడని, అందరూ కలిసిగట్టుగా పనిచేసి ప్రభుత్వ లక్ష్యాన్ని ప్రజల అభీష్టాన్ని నెరవేర్చాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. 2018లో అధికారులు మరింత ఉత్సాహంతో పనిచేయాలని కలెక్టర్ ఆకాంక్ష వ్యక్తం చేశారు. జాయింట్ కలెక్టర్ రవినాయక్ మాట్లాడుతూ అందరూ కలిసిగట్టుగా కృషి చేయడం ద్వారా ఆశించిన ఫలితాలు సులువుగా సాధించగలమన్నారు. భూరికార్డుల ప్రక్షాళనలో ఫిర్యాదులకు అతీతంగా వీఆర్‌ఏ స్థాయి నుంచి పనిచేయడం అభినందనీయమన్నారు. భూరికార్డులకు సంబంధించి పబ్లిక్ డాక్యుమెంట్ రూపొందించే క్రమంలో కలిసిగట్టుగా పనిచేసి పేద రైతులకు అండగా నిలవాలని జేసీ అధికారులకు సూచించారు. కలెక్టర్, జేసీలు ఈ సందర్భంగా జిల్లా ప్రజలకు, ప్రజాప్రతినిధులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కలెక్టర్, జేసీ, డీఆర్‌వోలను అధికారులు, వివిధ సంఘాల ప్రతినిధులు కలిసి శుభాకాంక్షలు తెలపారు. కార్యక్రమంలో ఆర్డీవోలు భూపాల్‌రెడ్డి, సూరజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



కలెక్టర్, జేసీలకు శుభాకాంక్షలు తెలుపుతున్న జిల్లా అధికారులు



హోంమంత్రి నాయిని నర్సింహారెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతున్న రాచకొండ పోలీసు కమిషనర్ మహేశ్‌భగవత్, డీసీపీ రామచంద్రారెడ్డి



ఎంపీ నర్సయ్యగౌడ్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న గాదె నరేందర్‌రెడ్డి

హ్యాపీ న్యూ ఇయర్

యాదాద్రి భువనగిరి ప్రతినిధి, నమస్తే తెలంగాణ: రాష్ట్ర విద్యుత్, ఎస్సీ సంక్షేమ శాఖల మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి, భువనగిరి ఎంపీ డాక్టర్ బూర నర్సయ్యగౌడ్‌ను టీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు గాదె నరేందర్‌రెడ్డి కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర హోంశాఖ మంత్రి నాయిని నర్సింహారెడ్డిని రాచకొండ పోలీసు కమిషనర్ మహేశ్ భగవత్ ఆధ్వర్యంలో డీసీపీలు, ఏసీపీలు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. యాదాద్రి భువనగిరి డీసీపీ రామచంద్రారెడ్డి హోంమంత్రికి శుభాకాంక్షలు తెలిపారు.